www.vishalabharati.com
epaper.vishalabharati.com

బుధవారం,
21 జూన్ 2023, హైదరాబాద్
సంపుటి: 1, సంచిక: 241

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



# రుణమాఫీ ఎగ్గొట్టిన మోసగాడు కెసిఆర్

## లక్షలోపు రుణాలు మాఫీ ఉత్తమాటేనా ?

5.66 లక్షల మందికి మాఫీ చేసి చేతులు దులుపు కున్నవ సీఎం?

31 లక్షల మంది రైతుల రుణాలపై భరోసా ఏది ?

రైతులను బ్యాంకుల వద్ద దొంగలు చేయడమే మీరిచ్చే భరోసానా..?

90 వేలలోపు రుణం మాఫీ అంటూ అసెంబ్లీలో నిలబడి చెప్పింది నిజం కాదా.

కేటాయించిన రూ.6,358 కోట్లు ఎక్కడ పాయె..?

వెంటనే రూ.21 వేల కోట్లు విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్.

31లక్షల మంది రైతుల రుణాలు తక్షణం మాఫీ చేయాలని వైయస్సార్టిపి పార్టీ డిమాండ్

**హైదరాబాద్, విశాల భారతి :** ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం నాయకుడి లక్షణం. అలాంటి లక్షణం తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు లేదన్నది స్పష్టం అయిందని వైయస్సార్టీపి అధ్యక్షురాలు షర్మిల అభివర్ణించారు. రెండు సార్లు నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచిన చరిత్ర తెలంగాణ ముఖ్యమంత్రికే దక్కుతుందని అన్నారు. దేశానికి రైతే పెద్ద దిక్కు, రైతు కష్టపడకుంటే అన్ని వ్యవస్థలు, రంగాలు ఆగిపోతాయన్నది అక్షర సత్యం. అలాంటి రైతుల బాగోగులు, సంక్షేమం చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. 2014 మాదిరి ఎన్నికల్లో రైతులందరికీ లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని 2018 ఎన్నికల్లోనూ అదే హామీ ఇచ్చి రైతులను బురిడీ కొట్టించారు దొర కేసీఆర్ అని అన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చి నాలుగేండ్లు దాటినా ఇప్పటి వరకు రుణమాఫీ చేయలేదని విడతల వారీగా 90వేలలోపు రుణమాఫీ చేస్తామని చెప్పి సీఎం కేసీఆర్ రైతులను మోసం చేశాడని పేర్కొన్నారు. కేవలం 37వేలలోపు రుణాలు ఉన్న రైతులకు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకున్నారని దుయ్యబట్టారు. 5.66 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని . అది కూడా కొద్ది మంది రైతులకే చేసి, ఇచ్చిన హామీని అటకెక్కించారని తీవ్రంగా విమర్శించారు. కేసీఆర్ దొర తీరుతో రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని తొమ్మి దేండ్లలో 9వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు అంటే అది కేసీఆర్ దొర పుణ్యమే అని మండిపడ్డారు. రైతు రుణమాఫీ కాకపోవడంతో రైతులు మనస్తాపం చెంది పురుగుల మందు తాగుతున్నా కేసీఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చడం లేదు. చనిపోయిన రైతు కుటుంబాలను బ్యాంకర్లు వేధిస్తున్నా కేసీఆర్ కు దున్నపోతు మీద వానపడ్డట్టుగానే ఉందని అన్నారు.లోన్లు ఇచ్చిన బ్యాంకులు రైతుల్ని డిఫాల్టర్లుగా ముద్ర వేశారు అంటే కల్వకుంట్ల దొర సిగ్గుతో తలదించుకోవాలి అని పేర్కొన్నారు. రైతులు డీఫాల్టర్లుగా ముద్ర పడడం బహూశా దేశ చరిత్రలోనే ఇది మొదటిసారి. బ్యాంకర్లు వడ్డీల మీద వడ్డీలు వేయడంతో అసలు రెండు రెట్లు అయింది. కేసీఆర్ ను నమ్మి కిస్తీలు కట్టకపోవడంతో వడ్డీ భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా 2లో



## కేసీఆర్‌కు అంత సీన్ లేదు

- మాయావతి, ములాయంల వంటి నేతల వల్లే కాదు
- ఎన్సీపీ నేత అజిత్ పవార్ సంచలన వ్యాఖ్యలు

స్టేట్ బ్యూరో-విశాల భారతి : సీఎం కేసీఆర్‌పై ఎన్సీపీ నేత అజిత్ పవార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలో కేసీఆర్ సక్సెస్ కాలేరని ఆయన వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో చేరుతున్న మహారాష్ట్ర నేతలకు ఎలాంటి అవకాశం రాదని వారికి కూడా తెలుసునని అజిత్ పవార్ పేర్కొన్నారు. మహారాష్ట్రలో అడుగుపెట్టేందుకు మాయవతి, ములాయం సింగ్ వంటి నేతలు తీవ్రంగా ప్రయత్నించి.. విఫలమయ్యారని ఆయన గుర్తుచేశారు. జాతీయ స్థాయి నాయకుడు కావాలని కేసీఆర్ ఎంతో ఆశపడుతున్నారని.. అందుకే బీఆర్ఎస్‌ను విస్తరించే పనిలో వున్నారని అజిత్ పవార్ దుయ్యబట్టారు. దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఈ స్థాయిలో వున్న సమయంలో బీఆర్ఎస్ ప్రచారం నిమిత్తం భారీగా డబ్బు ఖర్చు చేస్తోందని .. ఇంత మొత్తంలో కేసీఆర్‌కు ఎక్కడి నుంచి వస్తోందని అజిత్ పవార్ ప్రశ్నించారు. ఈ విషయం గురించి ఆలోచించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.




## జగన్నాత రథయాత్రలో అపశ్రుతి

- కూలిపడ్డ బాల్కనీ
- ఒకరి మృతి.. పలువురికి గాయాలు

2లో



# బీజేపీ మేలుకో..!



కర్నాటక అపజయంతో డీలా పడ్డ నేతలు

వచ్చే అసెంబ్లీ ఎన్నికలు కమలానికి కీలకం

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు దీటుగా వ్యూహాలు

ఐక్యతతో కదిలితే కారుకు బ్రేక్ పడటం ఖాయం

అధికార పార్టీ అవినీతి, అక్రమాలను నిలదీయడంలో విజయం

గ్యాస్, ఇంధన ధరల విషయంలో బీజేపీని దోషిలా నిలిపిన గులాబీపార్టీ

అసెంబ్లీ ఎన్నికల్లో బలమైన స్థానిక నేతలే కీలకం

**హైదరాబాద్ స్టేట్ బ్యూరో:** మరో నాలుగు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ ను మూడోసారి అధికారం దక్కకుండా బీజేపీ, కాంగ్రెస్ సహ ఇతర పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. ఇటీవల కర్ణాటక గెలుపుతో జోరు మీదున్న కాంగ్రెస్ విజయగర్వంతో ఎన్నికల బరిలోకి దూకుతుండగా.. పరాజయంతో కాస్త డీలా పడిన బీజేపీ నేతలు వ్యూహాలను రచించే పనిలో పడ్డారు. ఈ డిసెంబర్‌లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరంలతోపాటు తెలంగాణలోనూ ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల కమిషన్ సన్నాహాలు చేస్తుంది. అక్టోబర్ మొదటివారంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి.

### బీజేపీకి కీలకం

ఈ ఎన్నికలు బీజేపీ కీలకం. అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే వెంటనే 2024లో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో విజయ ఢంకా మోగించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ దూకుడుతో పాటు పదునైన వ్యూహాలను రూపొందించాల్సి ఉంటుంది. ఇప్పటికే కాంగ్రెస్ చాపకింద నీరులా దూసుకుపోతుంది. బీఆర్ఎస్ డబ్బు, మద్యం స్టాకులను పెంచుకుంటుంది. ఇప్పటికే సిట్టింగ్ లను హెచ్చరించిన గులాబీ బాస్, అభ్యర్థుల ఎంపికపై ఓ క్లారిటీకి వచ్చినట్లు తెలుస్తోంది. 10-15 సిట్టింగ్ లను మార్చే యోచనలో ఉన్నట్టు సమాచారం. వీరిలో కొందరు ఇప్పటికే కాంగ్రెస్ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తుంది. మరో నెల రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మార్పులు తథ్యమని సమాచారం. అధికార పార్టీని ఇబ్బంది పెట్టే సామర్థ్యం ఉన్న నేతలను ఆహ్వానించి సముచిత స్థానం ఇచ్చేందుకు బీజేపీ సిద్ధమైతేనే రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ బలం పెరుగుతుంది.

### గెలుపు కావాలంటే..

బీఆర్ఎస్ కు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని ఇటీవల బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అదే జరిగితే రాబోయే ఎన్నికల్లో బీజేపీ సీట్లు పెరిగే అవకాశం ఉంది. అదే సమయంలో బీజేపీ క్షేత్ర స్థాయిలో దృష్టి సారించాల్సి ఉంది. బీఆర్ఎస్ నుంచి ఇప్పటికే కమలం పార్టీలో మిగతా 2లో

# తెలంగాణలో టీడీపీ బలంగా ఉంది

## వచ్చే ఎన్నికలకు సర్వం సన్నద్ధంగా ఉండాలె..

పార్టీ కార్యక్రమాల అమలుకు క్షేత్రస్థాయిలో సంస్థాగత నిర్మాణం జరగాలి..

అన్నిస్థాయిల కమిటీలు వెంటనే వేయాలి

మెదక్, వరంగల్ పార్లమెంటు పార్టీ నాయకులకు తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశం...



**హైదరాబాద్,విశాల భారతి:** తెలంగాణలో టిడిపి బలంగా ఉందని,గ్రామ స్థాయి వరకు సంస్థాగత నిర్మాణం పూర్తిచేసి వచ్చే ఎన్నికలకుపార్టీ యంత్రాంగాన్ని సన్నద్ధం చేయాలని ఆ పార్టీహా తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మెదక్, వరంగల్ పార్లమెంటు టీడీపీ ముఖ్య నాయకులతో కాసాని జ్ఞానేశ్వర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నాయకులతో పార్టీ సంస్థాగత నిర్మాణం, కార్యక్రమాల అమలుతీరుపై చర్చించారు. అనంతరం ముఖ్య నాయకుల అభిప్రాయసేకరణ మేరకు మెదక్, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గాలకు తెలుగుదేశం పార్టీ మిగతా 2లో

# భట్టి యాత్రకు బ్రేక్..

- యాత్రలో స్వల్ప అస్వస్థతకు గురైన సీఎల్పీ నేత
- వైద్యుల సూచన మేరకు యాత్రకు విరామం



**తెలంగాణ బ్యూరో-విశాల భారతి :** తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మంగళవారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. తీవ్ర జ్వరంతో గత భట్టి విక్రమార్క బాధపడుతున్నారు. దీంతో ఆయనకు వైద్యులు చికిత్స అందించారు. అనారోగ్యం నేపథ్యంలో తన పాదయాత్రకు భట్టి విక్రమార్క బ్రేక్ ఇచ్చారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు భట్టి నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం కేతపల్లి మీదుగా సాగుతోంది. ఇవాళ 97వ రోజు పాదయాత్రలో భాగంగా కేవలం అరున్నర కిలోమీటర్లు మాత్రమే ఆయన నడిచారు. ఈ లోపు అస్వస్థతకు గురికావడంతో భట్టికి వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు .. ఎండలో తిరగడం వల్ల శరీరం డీహైడ్రేట్ అయి, షుగర్ లెవల్స్ తగ్గిపోయినట్లు డాక్టర్లు చెప్పారు. వైద్యుల సూచన మేరకు భట్టి విక్రమార్క తన పాదయాత్రకు విరామం ప్రకటించారు.



# ధనుష్ మృతికి కేసీఆర్ సర్కార్‌దే బాధ్యత

దశాబ్ది ఉత్సవాల్లో ట్రాక్టర్ కింద పడి బాలుడి దుర్మరణం

ధనుష్ మరణంపై బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి

బాధిత కుటుంబానికి పరిహారం చెల్లించాలని డిమాండ్

**హైదరాబాద్-విశాల భారతి:** ప్రజల ఉసురు పోసుకునేందుకే బీఆర్ఎస్ సర్కార్ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తోందా? అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బీఆర్ఎస్ మిగతా 2లో

# రేపు రాష్ట్రంలోకి నైరుతి ఎంట్రీ

- 10 రోజుల ఆలస్యం తర్వాత ప్రవేశించనున్న రుతుపవనాలు
- రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

**తెలంగాణ బ్యూరో- విశాల భారతి :** తెలంగాణలోకి జూన్ 21న (బుధవారం) రుతుపవనాలు చేరుకుంటాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. నైరుతి రుతుపవనాలు సుమారు 10 రోజుల ఆలస్యం తర్వాత 2023 జూన్ 21న తెలంగాణలోకి ప్రవేశించనున్నాయి. రేపటి నుంచి రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. రుతుపవనాలు ప్రారంభ దశలో



బలహీనంగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, జూన్ చివరి నాటికి వేగం పుంజుకుంటుందని భావిస్తున్నారు. దక్షిణ మిగతా 2లో

# రుణమాఫీ ఎగ్గొట్టిన మోసగాడు కెసిఆర్

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ చేసిన ద్రోహంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 31లక్షల మంది రైతులు బ్యాంకర్ల వద్ద తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు . బడ్జెట్ లో 2018 నుంచి ఇప్పటి వరకు దాదాపు రూ.26వేల కోట్లు కేటాయిస్తే అందులో కేసీఆర్ దొర ఖర్చు చేసింది కేవలం రూ.1200 కోట్లు మాత్రమే. అంటే మిగిలిన నిధులన్నీ కేసీఆర్ ఖజానాకే వెళ్లిపోయాయి అని అన్నారు. రుణమాఫీ పేరుతో నిధులను పక్కదారి పట్టించిన ఘనత కూడా కేసీఆర్ కే దక్కుతుందని వివరించారు. ఆనాడు మహానేత వైయస్ఆర్ ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదిలోనే రుణమాఫీ చేస్తే..కేసీఆర్ నాలుగేండ్లు దాటినా ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదు. మాట ఇస్తే తలనరుక్కుంటానని చెప్పే కేసీఆర్..వేల సార్లు మాట తప్పారు..మాట మార్చారు. ఇకనైనా రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పి, రైతులకు రుణమాఫీ చేయాలని వైస్సార్ తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. రైతులకు సీఎం కేసీఆర్ చెప్పిన దశలు, విడతలు ఎప్పుడో దాటిపోయాయి అని,ఏకకాలంలో రైతులందరికీ రూ.లక్ష రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు . తమది కిసాన్ సర్కార్ అని దేశాలు తిరిగి దొంగ ప్రచారం చేసుకుంటున్న కేసీఆర్ ఇచ్చిన హామీ నిలబెట్టుకోండి. లేదంటే రైతులంతా మీ సర్కారుపై తిరగబడి, మీ కారు కూతల సర్కారును బొంద పెడతారని హెచ్చరించారు.

# బీజేపీ మేలుకో..!

మొదటి పేజీ తరువాయి

చేరిన నేతలకు సముచిత స్థానం ఇవ్వడం లేదంటూ బైట జోరుగా ప్రచారం జరుగుతోంది. అదే నిజమైతే అది బీజేపీకి నష్టం చేసేదే. బీజేపీలోని సీనియర్ నేతలకు, వలసనేతలకు మధ్య రాజకీయ పరమైన విభేదాలు ఉన్నా.. వాటన్నింటిని పార్టీ కోసం వదులుకోవాల్సిందే. లేదంటే వచ్చే ఎన్నికల్లో అవన్నీ పార్టీ కేడర్ ను గందరగోళంలో పడేసే అవకాశం ఉందని రాజకీయ పండితులు చెబుతున్నారు. బీఆర్ఎస్ కు చెమటలు పట్టిస్తున్నా..ఒక్క మాటలో చెప్పాలంటే బీజేపీ మొత్తం నరేంద్రమోదీ చరిష్మా మీదే ఆధారపడి ఉంది. కానీ తెలంగాణలో ఆ పరిస్థితి ఉంటుందని కచ్చితంగా చెప్పలేం. అమిత్ షా, నడ్డాలు తరచూ తెలంగాణకు వస్తున్నా.. వారు బీఆర్ఎస్ ను ఇబ్బంది పెట్టేలా మాట్లాడే అవకాశం లేదు. అదే సమయంలో తెలంగాణ నేతలు కూడా తమ వంతుగా బీఆర్ఎస్ ను ఎక్కడికక్కడ నిలదీయాల్సి ఉంది. ఈ విషయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నా.. అవి జనాలకు ఎంతవరకు అర్థం అవుతాయన్నదే సమస్య. ఇక మాస్ లీడర్ గా పేరు తెచ్చుకున్న బండి సంజయ్ జనాల్లో ఎక్కువగా కనిపిస్తున్నారు. తన మాటలతో బీఆర్ఎస్ కు చెమటలు పట్టిస్తున్నా.. ఇటీవల దూకుడు తగ్గినట్టు అనిపిస్తుంది. ఈసారి తెలంగాణలో ఎలాగైనా సత్తా చాటేందుకు తన ప్రయత్నం చేస్తున్నారు. కేసీఆర్ కుటుంబంపై నేరుగా ఆరోపణలు చేయడం జనాల్లోకి వెళుతుంది. కుటుంబ పాలన అంటూ ఏకి పారేస్తున్నారు. అవినీతి రాజ్యమేలుతున్నదంటూ ప్రజల్లో ఆలోచనలు పెంచడంలో విజయం సాధించినట్టే కనిపిస్తోంది.

**హిందుత్వను వదలాల్సిందే**

ఇతర రాష్ట్రాలకు తెలంగాణకు వ్యత్యసముంది. కేవలం హిందుత్వ నినాదంతో హైదరాబాద్ మినహా మిగతా ప్రాంతాల్లో పెద్దగా ప్రభావితం చేసే పరిస్థితి ఉండదు. ఇటీవల కర్నాటకలో హిందూత్వ అంశాలే గెలుపునకు అడ్డం పడ్డాయన్న విషయాన్ని బీజేపీ నేతలు గుర్తు పెట్టుకోవాలి. ఈ ఎన్నికల్లో గణనీయమైన స్థానాల్లో విజయం సాధిస్తే.. అది వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయానికి బాటలు వేస్తుంది.

**ఐక్యతతో కదిలితేనే ఫలితం**

బీజేపీలో నేతలకు కరువు లేదు. కావాల్సింది వారిలో ఐక్యత. నిజామాబాద్ ఎంపీ అరవింద్, స్టేట్ చీఫ్ కు మధ్య మాటలు కల్వడం లేదు. వారిద్దరిది చెరోదారిలా ఉంది. ఈటలకు ప్రాధాన్యం దక్కడం లేదని అనిపిస్తుంది. బీజేపీ ప్రధాన ఆయుధమైన హిందుత్వను తెలంగాణలో లూప్ లైన్ లోకి పంపాల్సిందే. ఇప్పటి వరకు బీజేప నేతలు అధికార పార్టీ వైఫల్యాలను మాత్రమే ప్రశ్నించారు. ఇకపై ప్రజలకు ఏమీ చేస్తామో చెప్పాల్సి ఉంటుంది. అవే బీజేపికి ఓట్లను తెస్తుంది. అదే సమయంలో బీఆర్ఎస్ నేతల ఆగడాలను, అవినీతి నియోజకవర్గాల వారిగా ఎండగట్టేందుకు బలమైన నేతలను, కేడర్ కు తర్ఫీదునియ్యాలి. బీజేపీ నాయకులు ఎప్పటికప్పుడు ప్రజల సంక్షేమంపై దృష్టి సారించాల్సి ఉంది. అదే సమయంలో ఆయా పథకాల్లో జరిగిన అవినీతిపై విమర్శలు గుప్పించాలి. లేదంటే ప్రతిపక్షాలకు ఓటేస్తే తమకు అందుతున్న సంక్షేమ పథకాలు ఆగిపోతాయేమోనని ఆందోళన నెలకొనే ప్రమాదం ఉంది.

**అడ్డుకునే వ్యూహాలు కావాలి**

ఒకప్పుడు రూ.500లకే లభించిన ఎల్పీజీ సిలెండర్ ధర ఇప్పుడు రూ.1000 దాటింది. దినసరి కూలీలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతుండటంతో సహజంగానే వారికి కేంద్రంలో ఉన్న బీజేపీపై ఆగ్రహం ఉంటుంది. ఇది బీజేపీకి నష్టం చేసేదే. ఇదే అంశాన్ని బీజేపీ జనాల్లో బలంగా తీసుకెళ్తుంది. దీన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. దీనికితోడు పెట్రోల్, డీజిల్ ధరల ఎఫెక్ట్ పడకుండా వ్యూహాలను బీజేపీ నేతలు రచించాలి. చాలా విషయాలపై కేంద్ర ప్రభుత్వానికి నేరుగా నియంత్రణ లేకపోయినప్పటికీ ధరల పెరుగుదలపై మాత్రం బీజేపీని బీఆర్ఎస్ దోషిలా నిలపెట్టింది

## స్థానిక నేతలే బలంగా కావాలి

తెలంగాణలో బీజేపీ బలంగా ఉన్నట్టు కనిపిస్తున్నా.. నిజానికి బలమైన నాయకత్వం అన్ని జిల్లాలలో లేదు. దానికి తోడు మోదీ, షా, నడ్డా త్రయం మీదే పూర్తిగా బీజేపీ ఆధారపడిపోయింది. మోదీ వస్తే ఓట్లు వస్తాయన్న భ్రమల్లో తేలియాడుతుంది. కర్నాటక, అంతకు ముందు హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో మోదీ ప్రభావం తేలిపోయింది. దీంతో స్థానిక నేతలే బలంగా మారాల్సిన అవసరాన్ని బీజేపీ అధిష్టానం గుర్తెరగాలి. దేవేంద్ర ఫడణవీస్, యోగి ఆదిత్యనాథ్, హిమంతబిశ్వ శర్మ, శివరాజ్‌సింగ్ చౌహాన్ లు ఉన్న ఆయా రాష్ట్రాల్లో బీజేపీ ఎంత బలంగా ఉందో గమనించాలి. తెలంగాణలోనూ సైతం బీజేపీ స్థానిక నాయకులను తయారుచేయకపోతే ఒకప్పుడు కాంగ్రెస్‌కు పట్టిన గతే బీజేపీకి భవిష్యత్తులో పడుతుందని రాజకీయ పండితులు హెచ్చరిస్తున్నారు.

# తెలంగాణలో టీడీపీ బలంగా ఉంది

మొదటి పేజీ తరువాయి

అధ్యక్షులను, కార్యవర్గాన్ని కాసాని జ్ఞానేశ్వర్ ప్రకటించారు. అనంతరం కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ద్వారా పదవులు పొంది రాజకీయంగా ఉన్నత స్థితికి చేరిన నాయకులు పార్టీ ఫిరాయించినా.. కేడర్ మాత్రం పార్టీని వీడలేదన్నారు. రాష్ట్ర విభజన కారణంగా తెలంగాణలో తెలుగుదేశం పార్టీని నష్టపర్చే కుట్రలు జరిగినా పార్టీ శ్రేణులు చెక్కు చెదరలేదని చెప్పారు. అధికార యావ కోసం చాలా పార్టీలు గల్లీ నుంచి ఢిల్లీ పార్టీలుగా చెలామణి అవుతున్నా తెలుగుదేశం పార్టీ మాత్రం కేవలం తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారి సంక్షేమం కోసం పోరాడుతోందన్నారు. తెలంగాణలో లోకల్ స్టాండ్ ఉన్న పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. గత కొన్నేళ్లుగా స్తబ్ధతలో ఉన్న తెలుగుదేశం పార్టీ కేడర్ ఇప్పుడు మళ్లీ ఉత్సాహంతో పరుగులు పెడుతోందని,ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంతో పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా పచ్చజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లి టీడీపీ ఎక్కడికి పోదు అన్నారు. రాబోయే ఎన్నికలకు పార్టీని సర్వం సన్నద్ధం చేసేందుకు త్వరితగతిన సంస్థాగత నిర్మాణాన్ని పూర్తిచేయాలని పార్టీ నాయకులను ఆదేశించారు.

**నియామకాలు చేపడతాం...**

పార్టీ బలోపేతం కోసం కష్టపడి పనిచేస్తున్న నాయకులను పార్లమెంటు అధ్యక్షులుగా, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లుగా నియమిస్తామన్నారు. క్షేత్రస్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయడానికి పార్లమెంటు, అసెంబ్లీ, మండల, డివిజన్, గ్రామ, వార్డు స్థాయి వరకు పార్టీకి పూర్తిస్థాయి కార్యవర్గాలను వెంటనే నియామకం చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు హయాంలో తెలుగుదేశం ప్రభుత్వాలు అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలుగు జాతి ఉన్నంతవరకు చెరిగిపోవన్నారు. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక స్వాతంత్రాన్ని, కూడు, గూడు, బట్టను అందించడమే కాకుండా, ఆ వర్గాలకు ఆహార భద్రతను కల్పించిన ఘనత కేవలం తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. చంద్రబాబు నాయుడుహయాంలోముఖ్యమంత్రిగా నాడు ఐటీ రంగాన్ని బలోపేతం చేసి, అంతర్జాతీయ స్థాయిలో మౌలిక సదుపాయాలను కల్పించడం వల్లనే నేడు తెలంగాణ ఆర్థికంగా దేశంలో మొదటిస్థానంలో ఉందన్నారు. ఈ వాస్తవాలను ప్రజల్లోకి తీసుకుపోయి పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ కేడర్‌పై ఉందని, తెలుగుదేశం పార్టీ మరలా అధికారంలోకి వస్తే రెండు తెలుగు రాష్ట్రాలు ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చెందడం ఖాయమనిహపేర్కొన్నారు.

**నూతన కమిటీలు..**

మెదక్ పార్లమెంటు కమిటీ కార్యవర్గం..ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ రెడ్డి(మెదక్), భాస్కర్‌రెడ్డి(నర్సాపూర్), నాయకోటి కృష్ణ (పటాన్‌చెరు), ప్రధాన కార్యదర్శులుగా ఎండీ అఫ్జల్(మెదక్), వీవీ నర్సింహులు(సంగారెడ్డి), అధికార ప్రతినిధులుగా ఆకుల రాములు (దుబ్బాక), బి.నర్సింహులు(గజ్వేల్), మీసాల కృష్ణయ్య(నర్సాపూర్), కోశాధికారిగా అశోక్‌గుప్తా(గజ్వేల్), కార్యనిర్వాహక కార్యదర్శులుగా జంగెం నగేష్(నర్సాపూర్), ఎండీ ఖాజా(సంగారెడ్డి), వై మల్లేశం గౌడ్ (నర్సాపూర్), కార్యదర్శులుగా సంబంగ లక్ష్మణ్ (దుబ్బాక), నర్ర అశోక్(పటాన్‌చెరు), ఎండీ రఫీక్(పటాన్‌చెరు)

**అసెంబ్లీ నియోజవర్గాలకు ఇన్‌చార్జిలు, కో-అర్డినేటర్లు...**

దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా ఇల్లందుల రమేష్‌ను, మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా ఏకే గంగాధర్‌రావును, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా హన్మంతు వెంకట రమణను, వరంగల్ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా ఎండీ రహీమ్‌ను, వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా చాడ మరియ సురేఖను, పరకాల అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా గన్నోజు శ్రీనివాస్ చారిని నియమించారు. పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ కో అర్డినేటర్‌గా కరికె సత్యనారాయణను, స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ కోఅర్డినేటర్‌గా పుట్ట రజనీకాంత్‌ను నియమించారు. ఈమేరకు టీటీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నియామక ఉత్తర్వులు జారీచేశారు.



# రేపు రాష్ట్రంలోకి నైరుతి ఎంట్రీ

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలోని కొన్ని ప్రాంతాలలో నేడు (మంగళవారం) కూడా వర్షాలు కురిసే అవకాశం ఉండగా, జూన్ 26 నాటికి రాష్ట్రం మొత్తం రుతుపవనాల పరిధిలోకి వచ్చే అవకాశం ఉందని తెలిపింది. గతంతో పోలిస్తే ఈ ఏడాది తెలంగాణలో రుతుపవనాలు ఆలస్యమయ్యాయి. గత సంవత్సరం, రుతుపవనాలు జూన్ 13న రాగా, 2021 జూన్ 5న , 2020లో జూన్ 11న చేరాయి. రుతుపవనాల ఆలస్యం కావడానికి ఎల్ నినో వాతావరణ దృగ్విషయం కారణమని చెప్పవచ్చు. ఇది భారత్, ఆస్ట్రేలియా సహా పలు ఆసియా దేశాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయని వాతావరణ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

# వణికిస్తున్న వడగాడ్పులు

**● పిట్టల్లా రాలుతున్న జనం ● కేంద్రం అలర్ట్**

**విశాలభారతి, హైదరాబాద్:** ఉత్తర భారతంలో వడగాల్పులు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, బిహార్ వంటి రాష్ట్రాల్లో ఎండల తీవ్రతకు మరణాల సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతోంది. దీంతో కేంద్రం అప్రమత్తమైంది. వడగాల్పులపై కేంద్ర ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆయా రాష్ట్రాలకు ఐదుగురు సభ్యుల బృందాన్ని పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. వడగాల్పుల తీవ్రత నుంచి బయటపడటానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఇప్పటికే తగు సూచనలు చేసినట్లు చెప్పారు. ప్రజలను రక్షించడానికి కావాల్సిన తగు చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. వడదెబ్బతో ఎవరూ మరణించకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. ఉత్తరప్రదేశ్, బిహార్, హర్యానా తమిళనాడు,





మధ్యప్రదేశ్, జార్ఖండ్, విదర్భ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణల్లో విపరీతంగా వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. గత కొన్ని రోజులుగా దేశంలో వడగాల్పుల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటోంది. చాలా రాష్ట్రాల్లో మోతాదుకు మించి ఎండలు నమోదవుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో మూడు రోజుల్లోనే ఒకే జిల్లాలో 54 మంది మృతి చెందారు. 400 మంది అస్వస్థతకు గురయ్యారు. ఉత్తరప్రదేశ్, బిహార్, ఒడిశాల్లో ఎండల దృష్ట్యా వేసవి సెలవులను కూడా ప్రభుత్వం పొడిగించింది.

# నకిలీ ఔషధ కేంద్రాలపై కేంద్రం సీరియస్

**కేంద్ర వైద్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ**

**హైదరాబాద్:** దేశంలో నకిలీ ఔషధ కేంద్రాలపై కేంద్ర వైద్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ కీలక వ్యాఖ్యలు చేశారు. నకిలీ ఔషధాలను సహించేదే లేదని, భారత్ ఇదే విధానాన్ని పాటిస్తోందని స్పష్టం చేశారు. కలుషిత దగ్గుమందు కారణంగా పలువురు మృతి చెందారన్న నివేదికల నేపథ్యంలో.. 71 సంస్థలకు నోటీసులు జారీ చేసినట్లు కేంద్ర మంత్రి మాండవీయ తాజాగా ఒక వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. వాటిలో 18 సంస్థలను మూసివేయాలని ఆదేశించినట్లు చెప్పారు. దేశంలో నాణ్యమైన మందులు ఉత్పత్తి అయ్యేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని.. కేంద్రంతోపాటు నియంత్రణ సంస్థలు ఈ దిశగా అప్రమత్తంగా ఉన్నాయని తెలిపారు. భారత్.. ప్రపంచానికే ఫార్మసీలాంటిది. నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు అని అన్నారు. భారత ఔషధాలపై అనుమానాలు లేవత్తినప్పుడల్లా.. వాస్తవాలను కూడా పరిశీలించాలి. ఉదాహరణకు.. గాంబియాలో 49 మంది పిల్లలు చనిపోయారని నివేదికలు వచ్చాయి. ఇందులో వాస్తవాలు చెప్పాలంటూ 'డబ్ల్యూహెచ్‌వో'కు లేఖ రాశాం. అటువైపు నుంచి సమాధానం లేదు. ఆ దేశంలో చిన్నారుల మరణాలకు గల కారణాలను కనుగొనేందుకు ప్రయత్నించాం. మృతి



చెందిన పిల్లల్లో ఒకరికి డయేరియా అని తేలింది. డయేరియా ఉన్నవారికి దగ్గు మందు సిఫార్సు చేసింది ఎవరు అని మంత్రి ప్రశ్నించారు. ఒక సంస్థకు చెందిన మొత్తం 24 నమూనాలు తనిఖీ చేయగా.. అందులో నాలుగు ఫెయిల్ అయ్యాయి. సాధారణంగా ఒక బ్యాచ్‌లో ఒక నమూనా విఫలమైతే.. మిగతా అన్నీ విఫలమవుతాయి. కానీ, 20 నమూనాలు బాగుండి.. నాలుగు నమూనాలు విఫలమవ్వడం అసాధ్యం. అయినప్పటికీ, మేం అప్రమత్తంగా ఉన్నాం. నాణ్యమైన మందుల ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నాం. ఈ విషయంలో 125కుపైగా ఔషధ తయారీ సంస్థల్లో తనిఖీలు చేపట్టాం. వాటిలో 71 కంపెనీలకు నోటీసులు జారీ చేశాం. 18 సంస్థల మూసివేత నోటీసులు ఇచ్చామని మాండవీయ తెలిపారు.

సమాచార హక్కు చట్టం కమిషనర్ల

# నియామకంలో జాప్యం ఎందుకు

**తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు**



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం కమిషనర్ల నియామకంలో జాప్యంపై ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ దాఖలు చేసిన పిల్‌పై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ప్రధాన కమిషనర్, కమిషనర్ల నియామకం పరిశీలనలో ఉందని ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమర్పించిన అఫిడవిట్‌పై ఈ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రతిపాదనలు ఎప్పుడు, ఎవరికి ఇచ్చారనే వివరాలు లేవని, సీఎస్ నివేదిక మొక్కుబడిగా ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది. సమాచార కమిషనర్ల నియామకానికి తీసుకున్న చర్యలు జులై 7లోపు తెలపాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.

# ధనుష్ మృతికి కేసీఆర్ సర్కార్‌దే బాధ్యత

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా విద్యా దినోత్సవాన్ని నిర్వహించింది. అయితే హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడలో చేపట్టిన విద్యాదినోత్సవ కార్యక్రమంలో అపశృతి చోటుచేసుకుంది. విద్యార్థులు ర్యాలీ నిర్వహిస్తుండగా వీధి కుక్కలు వెంటపడ్డాయి. వాటి నుండి తప్పించుకునేందుకు పరుగెత్తిన ధనుష్ ట్రాక్టర్ కింద పడి మరణించాడు. ఈ ఘటనపై స్పందించిన బండి..ఇది దిగ్భ్రాంతికరం అన్నారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపిన ఆయన.. స్కూల్‌లో చదువుకుంటున్న విద్యార్థిని దశాబ్ది ఉత్సవాలకు తీసుకొచ్చిన ప్రభుత్వమే ఈ మృతికి బాధ్యత వహించాలన్నారు. తక్షణమే బాధిత కుటుంబానికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనేలా యంత్రాంగంపైనే కాకుండా విద్యార్థులను సైతం ఈ ప్రభుత్వం బలవంత పెట్టడం దారుణం అన్నారు. గతంలో ఖమ్మం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాల్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుని ఇద్దరు మృతి చెందారు.



వనపర్తి జిల్లాలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కళ్యాణ లక్ష్మి చెక్కు తీసుకునేందుకు వచ్చిన ఓ వృద్ధురాలిని రోజంతా ఎదురుచూసేలా చేసి ఆమె మృతికి కారణం అయ్యారని ధ్వజమెత్తారు. ఇప్పుడు దశాబ్ధి ఉత్సవాల్లో ధనుష్ దుర్మరణం పాలయ్యాడని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు తీసేందుకే మీ సమ్మేళనాలు, ఉత్సవాలు, వేడుకలా బండి సంజయ్ నిలదీశారు.

# జగన్నాత రథయాత్రలో అపశ్రుతి

**విశాలభారతి, హైదరాబాద్:** గుజరాత్‌లో జరిగిన జగన్నాథ రథయాత్రలో అపశృతి చోటుచేసుకుంది. యాత్ర కొనసాగుతుండగా.. పక్కనే ఉన్న శిథిలమైన ఇంటి రెండో ఫ్లోర్ బాల్కనీ కూలింది. ఈ ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అహ్మదాబాద్‌లోని దరియాపూర్‌లో మంగళవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. 146వ జగన్నాథ రథయాత్ర అంగరంగ వైభవంగా జరుగుతోంది. భక్తులతో రహదారి కిక్కిరిసిపోయింది. రోడ్డు వెంట ఉన్న ఇళ్లలోని బాల్కనీల నుంచి భక్తులు రథయాత్రను తిలకిస్తున్నారు. ఈ క్రమంలో ఓ శిథిలమైన ఇంటి రెండో ఫ్లోర్ బాల్కనీ అకస్మాత్తుగా కూలింది. దానిపై నిలుచుని ఉన్నవారు ఒక్కసారిగా కిందపడిపోయారు. కొన్ని శిథిలాలు రహదారిపై ఉన్న భక్తులపై పడిపోయాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించామని పోలీసులు తెలిపారు. రథయాత్రకు సంబంధించి అన్ని జాగ్రత్తలు అధికారులు తీసుకున్నారని వెల్లడించారు. భవనం చాలా కాలం క్రితం నిర్మించినందున శిథిలమైపోయిందని పేర్కొన్నారు.

# అర్వింద్‌కు కవిత భయం..

- కవిత యాక్టివ్ పాలిటిక్స్‌తో బెంబేలు...
- మళ్లీ లిక్కర్ కేసును బూచీగా చూపే యత్నం..
- డీలా పడిన బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలు...
- ఎంత లేట్ అయితే అంత గట్టిగా కేసు ఉంటుందని పరోక్షంగా ఢిల్లీ లిక్కర్ స్కాం పేరును వాడుకునే యత్నం...
- కాంగ్రెస్ పుంజుకోవడం.. బీజేపీ డీలా పడటం.. బీఆరెస్‌లో కవిత దూకుడు జీర్ణించుకోలేకపోతున్న అర్వింద్..



**నిజామాబాద్ బ్యూరో విశాల భారతి :** రాజకీయాల్లో పరిస్థితుల్లో ఎప్పుడూ ఒకేలా ఉండవు. మనదే నడవాలంటే ఎల్లప్పుడు అలా కుదరదు. హవా కొంతకాలమే. కాలచక్రం తిరిగే కొద్దీ పరిణామాలూ మారుతాయి. ఇప్పుడు ఇందూరు రాజకీయాల్లో చాలా మార్పులు జరుగుతున్నా యి. ఎంపీగా కవితపై గెలిచిన అర్వింద్ మొన్నటి వరకు తనకు తిరుగలేదనుకున్నాడు. జిల్లాలో బీజేపీకి ఇక ఎదురేలేదనుకున్నాడు. కానీ ఒక్కొక్క పరిణామం ఆ పార్టీని ప్రశ్నార్థకంలో పడేసి డీలా చేసేస్తోంది. దీనికి తోడు ఎమ్మెల్సీ కవిత మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అయ్యారు. ఆమె దూకుడు చూసి అర్వింద్ జడుసుకున్నట్టున్నాడు. ఢిల్లీ లిక్కర్ స్కాం పేరుతో మొన్నటి వరకు బీజేపీ శ్రేణులు పండుగ చేసుకున్నాడు. కవిత జైలుకు పోవడం ఖాయమనే రీతిలో సంబురాలు చేసుకున్నారు. కామెంట్లు పెట్టుకున్నారు. కానీ కొండంత రాగం తీసి.. ఏదో అన్నట్టు ఢిల్లీ లిక్కర్ స్కాం పేరుతో చేసిన హడావుడి ముగిసింది. అసలు దాని గురించి పట్టించు కునేవారేలేరు. అది గడిచిన, గతించిన సంఘటనలా మారి పోయింది. కానీ ఇది బీజేపీని పెద్ద దెబ్బే తీసింది. కవితను అరెస్టు చేయలేదంటే బీజేపీదే లోపం.. అనే రీతిలో స్వపక్షంలోనే వచ్చింది. దీంతో అంతటా బీజేపీపై రాజకీయంపై, అధిష్టానంపై అపనమ్మకం, అపప్రదతో ఉన్నారు. బెదిరించేందుకు ఉపయోగించే ఈ అస్త్రం కాస్తా బీజేపీకే తాకింది. దీంతో మరింత డీలా పడిపోవడంతో కషాయ శ్రేణులు అయోమయంలోదీనికి తోడు ఇందూరు రాజకీయాల్లో కవిత యాక్టివ్ కావడం.. అందరినీ కలవడం.. పార్టీని బలపేతం చేసి జిల్లాలో పూర్వవైభవం కోసం దూకుడు మీద ఆమె వెళ్తున్న తీరు బీజేపీ శ్రేణులను.. ముఖ్యంగా ఎంపీ అర్వింద్‌ను కలవరపెడు తున్నాయి. అందుకే అతను మళ్లీ ఢిల్లీ లిక్కర్ స్కాం కేసును బూచీ వాడుకోవాలని చూస్తున్నాడు. బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు దిగాడు. తనకు షరా మామూలైన రీతిలో. సోమవారం అంకాపూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పరోక్షంగా ఈ కేసు మరింత బలంగా కాబోతుందని, కవిత జైలుకు వెళ్లకతప్పదనే ఉద్దేశ్యంతో ఇన్‌డైరెక్ట్‌గా ఆ పార్టీ శ్రేణులకు బూస్టింగ్ ఇచ్చే పనిని భుజానేసు కున్నాడు. పనిలో పని బావకు కూడా కేసులు తప్పవంటూ హరీశ్‌రావు ప్రస్తావన కూడా తీసుకొచ్చాడు. మట్లాడేందుకు సబ్జెక్టు లేదు. ఏం చేస్తామో చెప్పేందుకు ముందస్తు ప్లానింగ్ లేదు. డీలా పడిన పార్టీకి జాకీలు పెట్టి లేపేదెలా...? అనుకుని ఇలా ఢిల్లీ లిక్కర్ స్కాం మెడ కేసుకుని తిరుగుతున్నాడు అర్వింద్.

# సర్వాంగ సుందరంగా తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలు

**రూరల్ ఎమ్మెల్యే టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్.**



**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి :** సర్వాంగ సుందరంగా తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలలన్నీ విలజిల్లుతున్నాయని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. మంగళవారం రూరల్ నియోజకవర్గంలోని గుండారం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్రం శతాబ్ది ఉత్సవాల భాగంగా జరిగిన మన ఊరు మనబడి దినోత్సవంలో పాల్గొన్నారు. గురుకులాల్లో చదివే ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి 1 లక్షా 25 వేల రూపాయలు ఖర్చు చేస్తుంది అన్నారు. నాణ్యమైన విద్యావిధానం, ఇంగ్లీష్ మీడియంలో బోధన, సన్నబియ్యంతో భోజనంతో ప్రభుత్వ పాఠశాలల్లో రోజురోజుకీ విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించడానికి 20 లక్షల ఓవర్సీస్ ఉపకార వేతనం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని పేర్కొన్నారు. అనంతరం గుండారం గ్రామంలో మన ఊరు మన బడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మౌలిక వసతుల కల్పన పనుల కోసం 13.34 లక్షలు నిర్మించిన గదులను మన ఊరు మన బడి ఉర్దూ మీడియం స్కూల్ కు సంబంధించిన మౌళిక వసతుల కల్పన పనులకు 11.71 లక్షలుతో నిర్మించిన గదులను రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే శ బాజిరెడ్డి గోవర్దన్, ఆయనతోపాట ఎమ్మెల్సీ శ్రీ విజి గంగాధర్ గౌడ్ గ జిల్లా యువ నాయకులు జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జెడ్పిటిసి శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ప్రగతి బాటలో ముందుకు సాగుతున్నది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ, కొత్తగా గురుకుల పాఠశాలలను నెలకొల్పుతూ, ప్రైవేటు, కార్పొరేట్ విద్యారంగాన్ని తలదన్నేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నది. నాణ్యమైన విద్యావిధానం, ఇంగ్లీష్ మీడియంలో బోధన, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరిగింది అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 26,065 ప్రభుత్వ పాఠశాలల్లో మూడు దశల్లో మౌలిక వసతులు మెరుగు పరచేందుకు "మన ఊరు మన బడి" కార్యక్రమం ఆంగ్ల మాధ్యమంలో బోధించడానికి అనుగుణంగా ఉపాధ్యా యులందరికీ శిక్షణ విద్యారంగ అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్న తెలంగాణ ప్రభుత్వం దేశంలోకెల్లా అత్యధిక గురుకుల విద్యాలయాలు కలిగిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 1,002 గురుకుల పాఠశాలలలో 5,99,537 మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన సర్కారు బడుల్లో మౌలిక వసతుల కల్పనకు మన ఊరుమన బడి కార్యక్రమాన్ని తీసుకొచ్చి వాటి రూపురేఖలే మారుస్తున్న సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం.దేశానికే ఆదర్శం అని అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మితో సామాజిక భద్రత కల్పిస్తున్నదని, బీడీ పెన్షన్ వృద్ధాప్య పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్, రైతులకు 24 గంటలు కరెంట్ ప్రేమిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉంది కదా, మరి తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఇతర రాష్ట్రాల్లో ఎందుకు అమలు అవుతలేవు, అమ్మకు అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేయిస్తాడట, అన్నా చందంగా మారింది బిజెపి నాయకుల తీరు. అన్ని రంగాల్లో అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం కేసీఆర్‌కు మరోసారి తెలంగాణ ప్రజలు ముఖ్యంగా మన నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు, పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫార్మ్స్, పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన 15 లక్షల రూపాయలతో పాఠశాలలో ఏర్పాటుచేసిన మూడు డిజిటల్ క్లాస్ రూమ్స్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జెడ్పిటిసి శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్ , ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, స్థానిక ఎంపీపీ అనుష ప్రేమ దాస్, జడ్పిటిసి బోల్లింక సుమలత, వై ఎంపీపీ అన్నం సాయన్న, నూడా డైరెక్టర్ ప్రభాకర్, మండల కో ఆప్షన్ అజాన్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్, వివిధ చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎల్పీ నేత బట్టి విక్రమార్కను కలిసిన పోకల దేవదాస్

**నకిరేకల్ విశాలభారతి** సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క పాదయాత్ర నకిరేకల్ నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ బట్టి విక్రమార్క ని కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో పాదయాత్రలో కలిసి నడుస్తూ నియోజకవర్గ సమస్యల ను ఈ సందర్భంగా వివరించారు.



## శేర్ లింగంపల్లిలో విద్యా దినోత్సవం

**శేరిలింగంపల్లి- విశాలభారతి :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం నిర్వహించారు. అందులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ ఆధ్వర్యంలో లింగంపల్లిలో సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి అనాధ బాల,బాలికల వసతిగృహం నందు మంగళవారం పుస్తకాల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ అన్నిదానాల్లోకల్లా విద్యాదానం బహు గొప్పది అట్టి విద్య అందించడంలో కెసిఆర్ గారి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకువచ్చి పేద, మధ్యతరగతి పిల్లలను చదివించడంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించి వారి కోసం సుమారు 1100 పైచిలుకు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యని అందించడంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నేడు విద్యాబోధన చేయడం జరుగుతుంది పిల్లలందరూ కూడా ఈ అవకాశాలను అందిపుచ్చుకొని మరి ఉన్నత విద్యావంతులై వారి వారి జీవితాలలో వెలుగు దిద్దుకోవాలని బండి రమేష్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ శర్మ, జి సంగారెడ్డి, శేఖర్ గౌడ్, నర్సింగ్ రావు, బాలరాజ్, సలీంఖాన్, అబ్దుల్ మునాఫ్ ఖాన్,అంజద్,అమ్ము, లక్ష్మణ్,దేవేందర్, వెంకటరమణ,సాయి,సునీల్ రెడ్డి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఎం సాధించరని దశాబ్ది సంబరాలు




**సూర్యాపేట - విశాలభారతి** సిపిఐ (ఎం_ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ దశాబ్ది వేడుకలపై సభ నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి. కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా చేస్తున్నారన్నారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. 20 ప్రశ్నలతో చార్జ్ సీటు తయారు చేశామని వీటికి సమాధానం చెప్పాలన్నారు. దళిత ముఖ్యమంత్రి ఏమయ్యాడు, దళితులకు మూడు ఎకరాల భూమి ఎటు పోయింది, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎంతమందికి ఇచ్చరానీ ప్రశ్నించారు. అన్ని రకాల పరీక్ష పత్రాల లీకేజీ ఎందుకు జరుగుతున్నది. ఈ లీకేజీలో లక్షల కుంభకోణం ఎవరు చేశారు. రైతు రుణమాఫీ నేటికీ ఎందుకు అమలు చేయలేదు. పంటల భీమా ఎందుకు అమలు కావడం లేదు. తెలంగాణలో గృహహింస దేశంలో రెండవ స్థానంలో ఉన్నది నిజం కాదా మద్యంపై వచ్చిన ఆదాయం పైనే రాష్ట్ర సాధన కొనసాగించడం వాస్తవం కాదు. తెలంగాణలో రోగం కంటే వైద్య ఖర్చు ప్రమాదకరంగా మారింది వాస్తవం కాదా. సూపరిపాలనలో ఫ్రెండ్లీ పోలీసులు 34 కస్టడీ మరణాలు జరిగినవి. వాస్తవం కాదా అన్నారు. పోడు ఇవ్వక పోతివి గూడు లేకుండా చేస్తే ఇవన్నీ మీ పాలనలో జరిగినది వాస్తవం కాదా. ఇదేనా సంబరాలు అంటూ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, ఐ ఎఫ్ టు యు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షుడు పి. లక్ష్మయ్య,పి వై ఎల్ జిల్లా కార్యదర్శి సైదులు, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కారింగుల వెంకన్న, జిల్లా నాయకులు అలుగుబెల్లి వెంకటరెడ్డి, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, దశరథ, నర్సిరెడ్డి,వీరబోయిన రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు




## త్రిపురలో బీజేపీ దాడులను ఖండించండి

**నూతనకల్ - విశాలభారతి :** త్రిపుర రాష్ట్రంలో ప్రజాతంత్ర వాదులపై బిజెపి దాడులను ఖండించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి అన్నారు. మంగళవారం నూతనకల్ మండల కేంద్రంలో రైతు సంఘం ( ఏఐకేఎస్) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందాల శంకర్ రెడ్డి మాట్లాడుతు బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ప్రజలను మతంపేరుతో విభజన రేఖలు గిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. అందులో భాగంగా మణిపూర్ లో హింస చెలరెగిందాన్నరు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కూసు సైదులు, నాయకులు బత్తుల జనార్ధన్, గజ్జల శ్రీనివాస్ రెడ్డి ,అలిపురం శ్రీనివాస్ రెడ్డి ,సామ దామోదర్ రెడ్డి ,సామ వెంకట్ రెడ్డి,బాలగాని సోమయ్య ,బోనగిరి లింగయ్య, తొట్ల శేఖరు, అనిల్ రెడ్డి ,ఎల్లావుల లింగయ్య, ఇతరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫలితాలు సాధించడం అభినందనీయం.

**నిజామాబాద్ బ్యూరో విశాల భారతి :** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ సదాశివనగర్ ఆదర్శ పాఠశాలలో జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫలితాలు సాధించడం అభినందనీయమని ఎంపీపీ గైని అనసూయ రమేష్ అన్నారు. మంగళవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదర్శ పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదాశివ నగర్ ఆదర్శ పాఠశాలకు రాష్ట్రస్థాయిలో మంచి పేరు ఉందని దాంతోపాటు అధ్యాపకుల కృషితో రాష్ట్రస్థాయి ఫలితాలు సాధిస్తున్నారని దీనిని రాష్ట్రంలోని అత్యున్నత మోడల్‌గా తీసుకోవాలని సూచించారు. పదవ తరగతిలో సైతం ఆరు 10 జిపిఎల్ సాధించడం అంతేగాకుండా మోడల్ స్కూల్లో చదివిన పూర్వ విద్యార్థులు ముగ్గురు ఎంబీబీఎస్ సీటులు సాధించడం గొప్ప విషయం అన్నారు. దాంతోపాటు ఇంజనీరింగ్ ఆర్మీ జవాన్లుగా ఎంతోమంది ఎంపిక కావడం సదాశివనగర్ మండలానికి గర్వకారణమన్నారు. అనంతరం ఉత్తమ విద్యార్థులను సన్మానించి ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలను ఏకరూప దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భానుమతి జడ్పిటిసి కమిలి నర్సింలు, వైస్ ఎంపిపి గాదారి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి బీరయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, విండో చైర్మన్ కమలాకర్ రావు, ఎస్ఎంసి చైర్మన్ రామ్ రెడ్డి, మహేందర్ రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.






## విద్యా వ్యవస్థను పటిష్టం చేసిన ఘనత కేసీఆర్ దే

**చిట్యాల - విశాలభారతి :** విద్యా వ్యవస్థను పటిష్టం చేసిన ఘనత కేసీఆర్ దేనని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ఆధునికీకరణ చేసిన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన పుస్తకాల గది (రీడింగ్ రూమ్) ని ప్రారంబించి విద్యార్థులకి రాగి జావ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు ఎవ్వరు విద్యా వ్యవస్థను పట్టించుకోలేదని, కానీ నేడు సిఎం కేసీఆర్ పాలనలో పండుగలా విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని సంతోషం వ్యక్తం చేశారు, ప్రశాంతమైన వాతావరణంలో, ఆహ్లాదకరమైన తరగతి గదులతో ప్రైవేటు స్కూల్లకు దీటుగా మన సర్కారు బడులు మెరుగులు దిద్దుకున్నాయని కొనియాడారు. అనంతరం విద్యార్థులకి స్కూల్ యూనిఫాం, పాఠ్య పుస్తకాలని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్, జడ్పిటిసి సుంకరిద్దనమ్మ యాదగిరి చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, ఎంపీఓ పద్మ, మండల విద్యాధికారి కుకుట్ల నరసింహ, చిట్యాల డి ఈఈ విష్ణువర్ధన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.జానకి, ఉపాధ్యాయురాలు ఎండి అదిలా భేగం, ఎస్ ఎంసి చైర్మన్ మేడి వీరస్వామి, వివిధ హోదాలలో ఉన్న నాయకులు అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మోతె - విశాలభారతి :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామ వెంకట్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ పిసిసి అధ్యక్షులు నల్లగొండ ఎంపీ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మత్రునాయక్, ఏ ఐ యు డబ్ల్యూ ఈ సి జిల్లాచైర్మన్ దోసపాటి చిరంజీవి,లాల్ తండా ఎంపీటీసీ లలిత భాస్కర్ నాయక్,హుస్సేనాబాద్ సర్పంచ్,అరె పద్మ ఆంధ్ర రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు తండు సంజీవ గౌడ్, మోతె గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు ముసుకు రామ చంద్రారెడ్డి,గురిజాల వెంకన్న, సామా పెద్ద వెంకటరెడ్డి,మాజీ ఉపసర్పంచి,బొక్క ఎల్లారెడ్డి, జలగం ఆంజనేయులు, అయితేబోయిన వెంకన్న గౌడ్, కారింగుల సైదులు, సామ ప్రభాకర్ రెడ్డి,బొక్కలింగారెడ్డి రెడ్డి, రేఖశ్రీను, దగ్గుల వెంకటేశం, బొడ్డు నారాయణ, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## గుక్కెడు నీళ్ల కోసం పడిగాపులు

**చర్ల - విశాలభారతి :** మంచినీటి కోసం మహిళలు రోడ్డు ఎక్కారు. తమ గ్రామంలో 20 రోజులుగా తాగడానికి మంచి నీళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని చర్ల భద్రాచలం ప్రధాన రహదారిపై గుంపెన గూడెం గ్రామ మహిళలు బిందెలు పట్టుకుని రోడ్డెక్కి రాస్తారోకో నిర్వహిస్తున్నారు. పలు వాహనాలు రాకపోకలకు ఇబ్బంది గురవుతున్నాయి , సంఘటనా స్థలానికి గ్రామపంచాయతీ సర్పంచ్ కొమరం నాగేంద్ర, నక్కపోయిన శీను మహిళలతో చర్చలు జరిపి నీటిని అందేలా చేస్తానని హామీ ఇచ్చారు.

# చిట్యాల లో ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు



**చిట్యాల - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోగికారి మాధవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా విద్యా దినోత్సవ వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తూ కార్పొరేట్ స్కూల్లకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని అన్నారు. విద్యార్థులు చదువులో ముందంజలో ఉండాలని పాఠశాలకు ఎల్లవేళలా తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రయోజనాలు కల్పించిందని, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాంలు , మధ్యాహ్న భోజనం తో పాటుగా సాయంత్రం వేళ స్నాక్స్, రాగి జావ అందిస్తున్నామని , అంతేకాకుండా ఉచిత మెడికల్ చెకప్ లు , విద్యార్థులకు విద్యా ప్రగతి కోసం టి.ఎల్.ఎం మేళాలు , సైన్స్ పరికరాల ప్రదర్శన , రీడింగ్ కార్నర్స్ , పాఠశాల లో గ్రంథాలయాల ఏర్పాటు , డిజిటల్ తరగతుల కోసం ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డు సిస్టం ద్వారా విద్యా బోధన లాంటి వినూత్న ప్రయోగాలతో తెలంగాణ రాష్ట్ర విద్యా ప్రగతి జాతీయస్థాయిలో అత్యున్నత అభివృద్ధి పథంలో అగ్రగామి గా నిలిచింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల ఎస్ ఎంసి చైర్మన్ గోలి భాస్కర్, నాయకులు జిట్టా చంద్రకాంత్, గ్యార శేఖర్, ఉపాధ్యాయులు మధుమతి రాధిక రేవతి, పద్మజ, ఇందిర, కవిత, సైదులు, శైలజ, వనజ మంజుల, జూనియర్ అసిస్టెంట్ సత్తయ్య, ఓ ఎస్ కలీల్, విద్యా వాలంటీర్ తిరుమలమ్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కావాలని కోయదోరలకు
# 50 లక్షలు ఇచ్చి పూజలు చేయించుకున్నావు

- కాళ్ళు మొక్కే సంస్కృతి చల్లా ధర్మారెడ్డిది
- అక్రమాలను బయటపెట్టే జర్నలిస్టులకు రక్షణ కరువైంది
- మహిళలను అవమానపరిచి కేసులు పెట్టించిన సంస్కృతి చల్లాది
- మట్టి దందా మురం దందా చేస్తున్న నిన్ను ప్రజలు ఓడగోట్టుడు ఖాయం
- మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళి



**విశాలభారతి వరంగల్ బ్యూరో :** మంత్రి పదవి రావాలని కోయదొరలకు రూ.50లక్షలిచ్చి పూజలు చేయించుకున్నావంటూ పరకాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళీధర్‌రావు విరుచుకుపడ్డారు.తనపై ధర్మారెడ్డి చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా వరంగల్ రత్న హోటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండా మురళి చల్లాను ఏకిపారేశారు. ప్రగతిసింగారం బ్రిడ్జి కోసం మూడురోజులు బతిలాడిన విషయం మరిచిపోయినవా అంటూ చల్లాను ప్రశ్నించారు. నంది పైపులు అమ్ముకున్న సంగతైనా గుర్తున్నదా అంటూ ఎద్దేవా చేశారు. అగ్రంపహాడ్‌లో మూడున్నర ఎకరాల భూమిచ్చి.. మా అమ్మనాన్నల విగ్రహాలు పెట్టినా.. దమ్ముంటే నువ్వు కూడా భూమిచ్చి విగ్రహాలు పెట్టాలంటూ సవాల్ చేశారు. చలివాగు ప్రాజెక్టు, శాయంపేటలో 14 ఎకరాల్లో మోడల్ కాలేజీ, వంచనగిరిలో కస్తూర్బా స్కూల్, మోడల్ కాలేజీ కట్టింది మీ అయ్యనా అంటూ మండిపడ్డారు. ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌కు స్థలం కొనిచ్చానని కొండా చెప్పుకొచ్చారు. కాళ్లు మొక్కే సంస్కృతీ నీది.. కేసీఆర్, కేటీఆర్ మెప్పు కోసం నువ్వు చేస్తున్న విషయం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కార్యకర్తలకు అండగా నిలిచేది కేవలం కొండా దంపతులు మాత్రమేనని అన్నారు. అక్రమాలను బయటపెట్టే జర్నలిస్టులకు రక్షణ కరువైందని, ఇక సామాన్య ప్రజానీకం పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల దగ్గర భూములు గుంజుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం.. మహిళా నాయకులను అవమానపరిచి కేసులు పెట్టించిన సంస్కృతి నీది అంటూ చల్లాపై కొండా మురళి ధ్వజమెత్తారు. మైసమ్మ సాక్షిగా చెబుతున్నా.. మట్టి దందా, మొరం దందా చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న నిన్ను వచ్చే ఎన్నికల్లో ఓడగొట్టుడు ఖాయమని అన్నారు. పరకాలలో వందమంది పేర్లు చెప్పగలవా అంటూ చల్లాను ప్రశ్నించారు. నన్ను ఉరికించుడు కాదు, మా కార్యకర్తలు, నాయకులే నిన్ను ఉరికిస్తరని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ తూర్పులో కొండా సురేఖ చేసిన అభివృద్ధి ప్రజలందరికీ తెలుసు. వారే రాబోయే రోజుల్లో కొండా సురేఖను గెలిపిస్తారు.




## రిటైర్డ్ ఎంపీడీవో రామకృష్ణయ్యది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

**విశాలభారతి - వరంగల్ బ్యూరో:** బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల చేతిలో హత్యకు గురైన రిటైర్డ్ ఎంపీడీవో రామకృష్ణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి. అనంతరం

బచ్చన్నపేట చౌరస్తాలో రాస్తారోకో చేసి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎంపీడీవో రామకృష్ణయ్య హత్యతో సంబంధం ఉన్న నిందితులను కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డిని మొదటి ముద్దాయిగా ఎఫ్ఐఆర్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. బచ్చన్నపేట చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి భూదాహం వల్ల నియోజకవర్గంలో ల్యాండ్ మాఫియాభూ దందాలు చేస్తూ ఎవరైనా వీరి అరాచకాలను ప్రశ్నిస్తే హత్యయత్నాలు చేస్తున్నారు. వారి కుట్రలో భాగంగా నే రామకృష్ణయ్య హత్య జరిగింది. దీనిపై ప్రభుత్వం సిట్టింగ్ జడ్జ్ తో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నా.రిటైర్డ్ ఎంపీడీవో రామకృష్ణయ్య కుటుంబానికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా నిలిచి పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్ల సిద్దారెడ్డి, నల్లగొని బాల కిషన్ గౌడ్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, వంగాల మల్లారెడ్డి, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, బనుక శివరాజ్, గంగం నర్సింహారెడ్డి, చారబుడి దయాకర్ రెడ్డి, మోటే శ్రీనివాస్, లింగాల నర్సిరెడ్డి, ఆలేటి సిద్దిరాములు, ఆలింపురం ఎంపీటీసీ మసూద్,మండల ఉపాధ్యక్షుడు జ్యోతి భాస్కర్, జంగిటి విద్యానాథ్, కంఠం కరుణాకర్,బొట్ల నర్సింగరావు, ముస్త్యల చందర్, పిట్టల సతీష్, ఆకుల లక్ష్మయ్య, బండారు శ్రీనివాస్, కదారు ప్రవీణ్, దాసరి శేఖర్ , పారుపెల్లి ప్రభాకర్ రెడ్డి ,దాసరి క్రాంతి,బిర్రు సత్యనారాయణ, మోటే మల్లేష్,గందమల్ల కమలకర్, బక్క ప్రవర్ధన్, గాజుల రాజు ,లింగాల రాజిరెడ్డి కరుణాకర్,మహిపాల్ రెడ్డి, దాసరి శ్రీకాంత్, నానిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు'

**విశాల భారతి - తుర్కయంజాల్:** దేవాలయాలు మానసిక ప్రశాంతతకు దోహదపడతాయని, ఆలయాల నిర్మాణానికి తమవంతు సహాయసహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని కాంగ్రెస్ తుర్కయంజాల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య అన్నారు. తొర్రూరులో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప, కామరాతి, మహంకాళి అమ్మవారి ఆలయాల నిర్మాణానికి ఐలయ్య దంపతులు రూ.లక్ష 16వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతై భగవంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నక్క శేఖర్ యాదవ్, హనుమంత్ గౌడ్, వేముల శంకర్, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, రాములు, ఎండీ షఫీ, శ్రీకాంత్, నవ భరత్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, ప్రగతి నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, ఇందిరమ్మ కాలనీ అసోసియేషన్ సభ్యులు, తొర్రూర్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి పెద్దపీట'

**విశాల భారతి - తుర్కయంజాల్ :** కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు, కాంగ్రెస్ తుర్కయంజాల్ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ సూచించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ 21వ వార్డు గంగిరెడ్డి కాలనీలో కంటి వెలుగు శిబిరాన్ని మంగమ్మశివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని.. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం కంటి వెలుగు పథకం చేపట్టిందన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు చేయడంతోపాటు అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టి.పీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, సూపర్‌వైజర్ నరసింహ, నరేందర్, భాస్కరరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ (ఎం_ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఆదర్శ వివాహం.




**సూర్యాపేట - విశాలభారతి :** గత మూడు సంవత్సరాల నుండి ప్రేమించుకుంటున్నటువంటి తిరుమలగిరి చెందిన పాలబిందేల ఉమా,గోరంట్ల గ్రామానికి చెందిన ఉప్పుల గణేష్ ల ఆదర్శ వివాహం(కులాంతర) నుచంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నూతన దంపతులకు సిపిఐ (ఎమ్ ఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు కార్యకర్తలు, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తమన్నారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎం _ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ మాట్లాడుతూ ఉమా,గణేష్ లు వీరిద్దరూ ఒకరినొకరు పరస్పరం అర్థం చేసుకొని తమ దాంపత్య జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించాలని చూశించారు. జీవితంలో సమస్యలు తలెత్తినప్పుడు శాస్త్రీయంగా అర్థం చేసుకొని తగు నిర్ణయాలు తీసుకొని జీవితంలో కొనసాగాలని తెలియజేశారు. సమాజంలో అనేక రకాల ప్రభావాలతో కుటుంబాలలో సమస్యలు తలెత్తుతున్నాయని వాటిని వీరు అర్థం చేసుకొని ముందుకు కొనసాగాలని తెలిపారు. పాలబిందెల ఉమా తన కుటుంబ సభ్యులను వదులుకొని కులాంతర వివాహం చేసుకునేటప్పుడు ముందుకొచ్చినందుకు అభినందన తెలిపారు. ఉమా ను గణేష్ కుటుంబ సభ్యులు ప్రేమ, ఆప్యాయలతో తమ కూతురుగా భావించి చూసుకోవాల్సిన బాధ్యత వారికి ఉందని అన్నారు. కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించాలని దీనికి ప్రభుత్వ యంత్రాంగం అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు పి. లక్ష్మయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్,పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కునుకుంట్ల సైదులు, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పోలబోయిన కిరణ్ కుమార్,సామా నర్సిరెడ్డి,వీరబోయిన రమేష్,గండు నగేష్, ఉప్పల మల్లయ్య, రాజమ్మ, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కారింగుల ఎంకన్న, ఉప్పుల నాగయ్య, ఉప్పుల లింగయ్య, ఉప్పుల శ్రీశైలం, వెంకన్న జట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ కుల వృత్తిదారులందరికీ ఆర్థిక సాయం చేయాలి

**మునగాల - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్రంలో లక్ష రూపాయలు సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క బీసీ కుల వృత్తుదారులందరికీ ఆర్థిక సహాయం చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017లో బీసీ లోన్ల కోసం దరఖాస్తు చేసుకున్న లక్షలాదిమంది నిరుద్యోగుల అప్లికేషన్లను పక్కనపెట్టి కొత్తగా బీసీ కుల వృత్తుదారులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. గతంలో పెండింగ్ లో ఉన్న బీసీ దరఖాస్తుదారులకి తక్షణమే రుణాలు మంజూరు చేయాలని అలాగే ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న వారందరికీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి రాజకీయం ప్రమేయం లేకుండా ఆర్థికంగా వెనుకబడిన పేదవారికి ఈ పథకం వర్తింపజేయాలని అన్నారు దరఖాస్తుదారులు లోన్లు మేము ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఆన్లైన్ సర్వర్లు చాలామంది దరఖాస్తు చేసుకోపోవడం వలన గడువు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భాష్యం వంశి, బత్తుల కిరణ్, గడ్డం గోపి, తవడబోయిన సాయి, పేరం లక్ష్మణ్, కొప్పుల లోకేష్, దుస్స రాకేష్ పాల్గొన్నారు.



## టీడీపీ వర్దన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ గా చాడ మరియ(సురేఖ) నియామకం

**విశాలభారతి - వరంగల్ బ్యూరో:** వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వర్దన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గా చాడ మరియ(సురేఖ)ను నియమిస్తూ టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.మంగళవారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్ లో మరియ (సురేఖ) కు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందజేసినట్లు మరియ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మరియ మాట్లాడుతూ వర్దన్నపేట నియోజకవర్గంలో టీడీపీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తానని అన్నారు.పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి తనకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించడం జరిగిందని,పార్టీ తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతలను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ నిబంధనలు పాటిస్తూ పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా గ్రామ స్థాయి నుండి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్,టీటీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## తెదేపాతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

**కోదాడ - విశాలభారతి :** కోదాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు పేర్కొన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని స్థానిక 14వ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వార్డులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. భువనేశ్వరి క్రియాశీలకంగా పార్టీలో లేకున్నప్పటికీ నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తూ ఆపదలో ఉన్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతున్నారని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం నాయకులు పార్టీని వీడారు తప్ప లక్షలాదిమంది కార్యకర్తల బలం తెలుగుదేశం పార్టీకి ఉందన్నారు. రాబోయే ఎన్నికల సమయానికి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కృషి చేయాలని తెదేపా శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం వారిలో పలువురికి సభ్యత్వాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యదర్శి తొండపు సతీష్ కుమార్, పట్టణ పార్టీ కన్వీనర్ ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, రాష్ట తెలుగు మహిళా కార్యదర్శి ఉప్పుగండ్ల సరోజ, మండల కన్వీనర్ కొండాసోమయ్య గౌడ్, చాపలశ్రీను, పిట్టలశోభన్ బాబు, గురవయ్య, కొల్లు సత్యనారాయణ, వివేకానంద, సజ్జా రామెహన్ రావు, మైకునాగులు, మన్నే శ్రీరామ్, చల్లాబాబు, కోటివీరయ్య, కాంతారావు, లంకాకర శ్రీను, సైదబాబు, పి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి కులాల రుణ దరఖాస్తుల గడువు తేదీని పెంచాలి



**చిట్యాల- విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం ఆర్థిక సహకారాన్ని అందించడానికి లబ్ధిదారుల నుండి దరఖాస్తులు చేసుకోవడానికి జూన్ 20 చివరి తేదీగా ప్రకటించిన గడువును పెంచాలని కోరుతూ చిట్యాల తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చేతివృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు అవిశెట్టి శంకరయ్య మాట్లాడుతూ వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం వారు వృత్తి పరికరాలను సమకూర్చుకొని మరింత నైపుణ్యంతో ఉత్పత్తులను తయారు చేసుకోవడానికి ఆసరాగా లక్ష రూపాయలు ఆర్థిక సహకారాన్ని అందిస్తామని ప్రభుత్వం ప్రకటించడాన్ని అభినందిస్తున్నామని అన్నారు .అదే సందర్భంగా జూన్ 9 నుండి జూన్ 20వ తేదీ వరకు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించడం ద్వారా వెనుకబడిన కులాల్లో వృత్తులు చేసుకునే వారు ,అత్యంత పేద వర్గాలు ,చదువు రానటువంటి వారు ఈ తక్కువ సమయాన్ని ఉపయోగించుకోలేకపోవడంతో పాటు కులము ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పొందడానికి వస్తున్నటువంటి సాంకేతిక కారణాలవల్ల ఇంకా అనేకమంది ఈ పత్రాలను పొందక దరఖాస్తులు చేసుకోలేకపోయారు. అందువల్ల నిజమైన లబ్ధిదారులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరి వారు అభివృద్ధి చెందాలంటే లబ్ధిదారులందరూ దరఖాస్తు చేసుకునే విధంగా ప్రభుత్వమే తగిన ప్రచారాన్ని నిర్వహించాలి అందరికీ సమాచారాన్ని అందించాలి అందుకు అనుగుణంగా దరఖాస్తుల గడువును మరో నెల రోజులు పెంచాలని కోరుతున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రుద్రారపు పెద్దలు, జిల్లా కమిటీ సభ్యులు అక్కెనపల్లి నాగయ్య, వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు రూపని శ్రీను ,రూపని లక్ష్మణ్, అర్జున్, యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ పాలకవర్గం తీరును ఖండించిన తుంగతుర్తి రవి

**మేడిపల్లి - విశాల భారతి :** పీర్జాదిగూడ కార్పొరేషన్ పాలకవర్గం తీరుతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు నేడు విద్యార్థులు కూడా బలవుతున్నారని కాంగ్రెస్ నేత తుంగతుర్తి రవి అన్నారు.

మొక్కలు నాటే కార్యక్రమానికి విద్యార్థులను పంపించాలని, పాఠశాల బస్సులను కూడా పంపించాలని గ్లోబల్ స్కూల్ పాఠశాల యాజమాన్యానికి హుకుం జారీ చేశారు. పాఠశాల యాజమాన్యం ససేమిరా అనడంతో కక్ష సాధింపు చర్యల్లో భాగంగా మంగళవారం స్కూల్ చుట్టూత గోతులు తీసి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు . స్కూలు చుట్టూ గోతులు తీయాల్సిన అవసరం ఏముంది, అసలు అక్కడ పనులు ఏమి జరుగుతున్నాయి అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మున్సిపల్ కమిషనర్ తో పాటు జలమండలి అధికారులను,



సానిటరీ ఇన్స్పెక్టర్లను ఆరా తీయగా తమకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. కార్యక్రమానికి విద్యార్థులను స్కూల్ బస్సులను పంపించకపోవడం కారణంగానే పాఠశాల యాజమాన్యాన్ని ఇబ్బందులకు గురి చేయడానికి తమకున్న అధికారాన్ని దుర్వినియోగం చేస్తూన్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.



## కోదాడ అభివృద్ధి ప్రదాత ఉత్తమ్

**కోదాడ - విశాలభారతి:** నల్గొండ పార్లమెంటు సభ్యులు, మాజీ పిసిసి అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ ఉత్తమ్ రానున్న రోజుల్లో ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజలకు మరింతగా తన సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు, కీసర సంతోష్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కీతా వెంకన్న, హనుమంతరావు, బాల్ రెడ్డి, కౌన్సిలర్లు షాబుద్దీన్, కర్రి సుబ్బారావు, గంధం యాదగిరి, పాలూరి సత్యనారాయణ, బాగ్దాద్, జిల్లా కార్యదర్శి పిడతల శ్రీను, కంపాటి శ్రీను, రేపూరి వెంకటాచారి, బాజన్, దాదావలి, రజనీకాంత్, బాబా, ధావల్, కుడుముల లక్ష్మీనారాయణ, పుల్లయ్య, శోభన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పంట రుణాలు మాఫీ చేయాలి

**మునగాల - విశాలభారతి :** లక్ష రూపాయల లోపు ఉన్న రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేసి రైతులను అప్పుల నుండి ఆదుకుని కొత్త రుణాలను ఇవ్వాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదర మెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తాహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తాహశిల్దార్ జవహర్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ 2018 అసెంబ్లీ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయల లోపు ఉన్న పంట రుణాలను మొత్తం మాఫీ చేస్తామని చెప్పి నేటి వరకు మాఫీ చేయలేదని ఆవేదన వ్యక్తులు చేశారు. ఈ నాలుగు సంవత్సరాల కాలం నుండి ఎదురు చూస్తున్న రైతులకు మాఫీ వస్తదని ఆశపడిన రైతులకు వడ్డీలు అప్పులు పెరిగి అప్పుల పాలవుతున్నారని ఇప్పటికైనా టిఆర్ఎస్ ప్రభుత్వం పంట బ్యాంకు రుణాలను మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులుదేవరం వెంకటరెడ్డి, వై సంఘం మునగాల మండల కమిటీ అధ్యక్షులు చందా చంద్రయ్య, కార్యదర్శి దేశీరెడ్డి స్టాలిన్ రెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం, మల్లారెడ్డి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, దేవరం శ్రీనివాస్ రెడ్డి, గొల్లపూడి కనకయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## 'కాంగ్రెస్ సవాల్‌కు బీఆర్ఎస్ కౌన్సిలర్ల సై'

**విశాలభారతి - తుర్కయంజాల్:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలన్న చైర్ పర్సన్, కాంగ్రెస్ కౌన్సిలర్ల సవాల్‌ను బీఆర్ఎస్ కౌన్సిలర్లు స్వీకరించారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి మున్సిపాలిటీకి చేసిన అభివృద్ధి పనులను వివరించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. అయితే 26వ తేదీ కాదు... 21న ఉదయం 10గంటలకు అంబేద్కర్ చౌరస్తాకు రావాలని బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కల్యాణ్‌నాయక్ ప్రకటన విడుదల చేశారు. చైర్మన్ సహా కాంగ్రెస్‌కు చెందిన 17మంది కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు రావాలని, కౌన్సిలర్ల భర్తలు వచ్చి కార్యక్రమాన్ని నాశనం చేయొద్దని కల్యాణ్‌నాయక్ సూచించారు.

# కొండా x ధర్మారెడ్డి

- వరంగల్‌లో పొలిటికల్ వార్
- పరకాలలో పోటీ చేయాలంటూ కొండా ఫ్యామిలీకి ధర్మారెడ్డి సవాల్
- పోటీ చేసి ఓడిస్తానంటూ కొండా మురళి ఘాటు రిప్లైహీటెక్కిన ఓరుగల్లు రాజకీయాలు





**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణలో ఎన్నికల వేడి పెరిగే కొద్దీ కీలకమైన నియోజకవర్గాల్లో సవాళ్లు, ప్రతి సవాళ్లు పెరుగుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇటీవల కేటీఆర్ పర్యటన తర్వాత ఒక్క సారిగా పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది. ఆ పర్యటన సందర్భంగా కేటీఆర్ పై కాంగ్రెస్ నేతలు కొండా మురళి, కొండా సురేఖ తీవ్ర విమర్శలు చేయడంతో.. పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి వారికి ఘాటు కౌంటర్ ఇచ్చారు. దాంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం ప్రారంభమయింది.

**ధర్మారెడ్డికి వార్నింగ్ ఇచ్చిన కొండా మురళి**

ధర్మారెడ్డి వ్యాఖ్యలపై కొండా మురళి స్పందించారు. అసలు ధర్మారెడ్డికి మా ఇంటి గేటు తెలుసా అంటూ ప్రశ్నించారు. నీ అంతు తేల్చడానికే వచ్చాను నేను అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను, కొండా సురేఖ, తన బిడ్డ భాష బాగోలేదని చెప్పడానికి ధర్మారెడ్డి ఎవరని ప్రశ్నించారు. పైపులు అమ్ముకొని బతికే వాడివని, కడియం శ్రీహరి దగ్గర ఉండి పదవులు పొందిన వాడివని.. నువ్వు కూడా మాట్లాడతావా అని ప్రశ్నించారు. పరకాలలో చేసిన అవినీతి, అక్రమాలు ప్రజలను ఎవరు అడిగినా చెబుతారని .. అలాంటి నువ్వు నాపై మాట్లాడటం సిగ్గుచేటన్నారు కొండా మురళి. పరకాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చల్లా ధర్మారెడ్డి ఉరికించడం ఖాయమని కొండా మురళి పేర్కొన్నారు.

**పరకాలలో ప్రచారం చేస్తాం.. దమ్ముంటే ఆపాలని సవాల్**

చెంచాగిరి అనేది బీఆర్ఎస్ పార్టీలో ఉందని పేర్కొన్న కొండా మురళి, తాను ఎక్కడికి రావడానికైనా సిద్ధమని డేటు, టైము ఫిక్స్ చేయమని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీలో దొరల పాలన సాగుతుందన్నారు. మైసమ్మ సాక్షిగా కొండ మురళి చెబుతున్నాడు నిన్ను పరకాలలో ఓడగొట్టటం ఖాయమని పేర్కొన్నారు. అధికారం ఎక్కువ రోజులు ఉండదని కొండా మురళి హెచ్చరించారు. అధికార గర్వం తో మాట్లాడితే దెబ్బ తింటావ్ అని హితవు పలికారు. కొండా మురళి భయపడేవాడు కాదని భయం అనేది తన వంశంలోనే లేదన్నారు. పరకాలలో తాము ధైర్యంగా ప్రచారం చేస్తారని, దమ్ముంటే ఆపాలని సవాల్ విసిరారు. వరంగల్ రాజకీయాలు క్రమంగా ఉద్రిక్తంగా మారుతూండటం.. రాజకీయవర్గాలను సైతం ఆందోళనకు గురి చేస్తోంది. హింసాత్మకంగా మారుతాయేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### దమ్ముంటే పరకాలలో పోటీ చేయాలని ధర్మారెడ్డి సవాల్

దమ్ముంటే వచ్చి పరకాలలో పోటీ చేసి గెలవాలని కాంగ్రెస్ నేతలు కొండ మురళి, కొండా సురేఖలకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సవాల్ విసిరారు. కొండా మురళి, కొండా సురేఖ భాష మార్చుకోవాలన్నారు. పరకాలలో గెలవలేక వరంగల్ పారిపోయారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ప్రజలు ఉరికించి కొట్టారని, అదే మళ్లీ భవిష్యత్తులో రిపీట్ అవుతుందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హెచ్చరించారు. ధర్మారెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి.

## సుల్తానాబాద్ బిజెపి మండల,పట్టణ శాఖ అధ్వర్యంలో టిఫిన్ బైటక్

**విశాల భారతి -సుల్తానాబాద్:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడి 9సం.లు పూర్తయిన సందర్భంగా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశం మేరకు, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపుమేరకు, మహాజన సంపర్క్ అభియాన్ లో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్ అధ్యక్షతన సుల్తానాబాద్ నీరుకుల్ల గ్రామంలోని మహాశక్తి రంగనాయకస్వామి దేవాలయం అవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి, మహాజన్ సంపర్క్ అభియాన్ రాష్ట్ర కన్వీనర్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ముఖ్యఅతిథిగా వచ్చి నీరుకుల్ల శ్రీరంగనాయకస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ప్రదీప్ కుమార్ గారు మాట్లాడుతూ... నరేంద్రమోడీ పాలన వచ్చి 9సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిఫిన్ బైటక్ నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం బిజెపి లోని కార్యకర్తలు అందరూ చిన్నపెద్ద అని తేడా లేకుండా కలిసిమెలిసి ఉండాలని,రాష్ట్రంలో ఉన్న మన మందరము ఒకటి అనే భావనతో రాబోవు రోజుల్లో ఒక శక్తిగా ముందుకు సాగాలని, సమాజంలో ఉన్నటువంటి కుళ్ళు, పేదరికాన్ని నిర్మూలించాలని, బిజెపి ఏదైతే చెబుతుందో అదే చేస్తుంది, ఏదైతే చేస్తుందో అదే చెప్తుంది, అందుకోసమే ఈ దేశంలో అతిపెద్ద పార్టీగా పార్లమెంటులో ప్రతిపక్షం లేకుండా అధిక స్థానాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, అలాగే మన మందరం కలిసి ఈ పార్టీని ముందుకు తీసుకుపోవాలని, బూతు స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు మనం అందరం కూడా ఒకటి అనే భావనను కల్పించడమే టిఫిన్ బైటక్ ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. ఈకార్యక్రమంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షులు వేల్పుల రాజన్న, సుల్తానాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, పెద్దపల్లి మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు రాజం మహంత, ఎలిగేడు మండల అధ్యక్షులు కోదాటి వెంకటరమణ రావు, కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షుడు చిలివేరి సంపత్, ఓదెల మండల అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్, రామగుండం బిజెపి సీనియర్ నాయకులు గుండెబోయిన లక్ష్మణ్ యాదవ్, పెద్దపెల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

**ఇబ్రహింపట్నం, విశాలభారతి:** కుటుంబాలు బాగు పడాలంటే చదువు ఒక్కటే మార్గమని ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తెలిపారు. మంగళవారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా విద్యధినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని నోముల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే చేతులమీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో ఎంతో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు, విశాలమైన తరగతులు, క్రీడా ప్రాంగణాలు, ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత దుస్తులు, ఉచిత పుస్తకాలు లాంటి ఎన్నో వసతులు ఉంటాయని, విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుతుందని తెలిపారు. కుటుంభాలు బాగుపడాలంటే చదువే ముఖ్యమని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తులకంటే కూడా మంచి చదువును అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య, ఎంపీపీ నర్మద, పీఏసీఎస్ చైర్మెన్ పుల్లారెడ్డి, సర్పంచ్ బాలరాజు, ఆర్డీవో వెంకటాచారి, ఎమ్మార్వో అనిత, ఎంఈవో వెంకట్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో తేజ్ సింగ్, ప్రధానోపాధ్యాయుడు సత్తారి రాజిరెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నడిగూడెం- విశాలభారతి :** నల్లగొండ పార్లమెంటు సభ్యులు టిపిసిసి మాజీ ప్రెసిడెంట్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఉత్తమ్ యువసేన ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వేపూరి సుధీర్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా మంత్రిగా ఉత్తంకుమార్ రెడ్డి మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అన్ని గ్రామాలకు తాగునీరు, సాగునీరు, సబ్ స్టేషన్లు, లిఫ్ట్ లు అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, ప్రధాన రహదారులు ఇందిరమ్మ ఇల్లు గ్రంథాలయాలు ప్రభుత్వ పాఠశాలలకు అదనపు గదుల నిర్మాణం ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం తో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఘనత ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తమ్ పద్మావతి గార్లదేనని ఆయన అన్నారు రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమన్నారు. ఉత్తంకుమార్ రెడ్డి ఉత్తమ్ పద్మావతి ల గెలుపు ఖాయమన్నారు. వారి హయంలోనే రెండు నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో ఏలుగూరి నాగరాజు కేశవాపురం ఉపసర్పంచ్ ఉపేందర్ గౌడ్ జూలూరి వీరాచారి శ్రీరాములు అంజయ్య సందీప్ మను అరవిందు చరణ్ రియాజ్ విజయ్ హైమద్ నరసయ్య ఉప్పతల శ్రీను వంశీ శ్రీకాంత్ శ్రీరామ్ వినేష్ శ్రీను గోవర్ధన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా తెలంగాణ విద్యా దినోత్సవం

**మేడిపల్లి - విశాలభారతి:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో తెలంగాణ విద్యా దినోత్సవ కార్యక్రమన్ని పురస్కరించుకుని మేయర్ జక్క వెంకట్ రెడ్డి, 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో పాఠశాలలో 30లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు గదుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు కార్మిక ఉపాధి శాఖ మంత్రి చమకూర మల్లారెడ్డి,గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే జానపద నృత్యాలతో అలరించారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా శాలువతో సన్మానించి,పూలబొకే అందించారు. ఈ కార్యక్రమంలో డీఈవో, మున్సిపల్ కమిషనర్,అధికారులు, కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు, మహిళా నాయకురాళ్లు, నాయకులు,డివిజన్ అధ్యక్షలు, కార్యదర్శులు,కాలనీల వాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



### సుదర్శన క్రియ తో ఆరోగ్యం మెరుగవుతుంది

**చిట్యాల - విశాలభారతి :** చిట్యాల మండల మరియు మున్సిపాలిటీ ప్రజలకు జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు శుభాకాంక్షలు తెలియజేశారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీ రవిశంకర్ గురూజీ విశ్వశాంతి కొరకు ప్రతి ఒక్కరు ప్రతినిత్యం యోగా చేయాలని అదే విధంగా సుదర్శన క్రియ, ప్రాణాయామం, మెడిటేషన్ చేయడం ద్వారా అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉంటారని, యోగా సర్వ రోగ నివారిణి అని పల్లపు బుద్ధుడు అన్నారు. యోగా డే సందర్భంగా పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ యోగ అంటే వ్యాయామ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం అని, మోక్ష సాధనలో భాగమైన ధ్యానం అంతః దృష్టి పరమానంద ప్రాప్తి లాంటి ఆధ్యాత్మిక పరమైన సాధనలకు పునాది అని, ధ్యానయోగం ఆధ్యాత్మిక సాధనకు, మానసిక ఆరోగ్యానికి చక్కగా తోడుపడుతుందని అన్నారు. జీవితం ఆనందదాయకంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు యోగా, సుదర్శన క్రియ ప్రతినిత్యం చేయాలన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ గురూజీ ప్రపంచ వ్యాప్తంగా 186 దేశాల లోని అన్ని వర్గాలవారు 45 మిలియన్ ప్రజలకు దీని ద్వారా గొప్ప ప్రయోజనాలను పొందారన్నారు. అదేవిధంగా చిట్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో యోగా, సుదర్శన్ క్రియ కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరికి ఆరోగ్యాన్ని ఆనందాన్ని పంచాలని ఒక లక్ష్యంతో ముందుకెళ్తామన్నారు.

## ఆదర్శ పాఠశాలలో సరస్వతి పూజ హోమం



**జఫర్ గడ్ - విశాలభారతి :** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సరస్వతి పూజ హోమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్త అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలలలో నిర్వహించారు. ఉదయం ఏడున్నర గంటల నుంచి ప్రారంభమై వివిధ భాగాలుగా కార్యక్రమాల్లో విద్యా దినోత్సవం శీర్షికన తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యాభివృద్ధి గురించి,విద్యాశాఖ సాధించిన విజయాల గురించి,దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖకు కేటాయించడం జరిగింది. అందులో భాగంగా జఫర్గడ్ ఆదర్శ పాఠశాలలో ప్రత్యేకమైన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎందుకంటే ఆదర్శ పాఠశాలలు ప్రారంభమై దశాబ్ది కాలం పూర్తయిన సందర్భంగా మోడల్ స్కూల్లో ప్రత్యేకించి సరస్వతీ పూజ నిర్వహించడం ఉపాధ్యాయులు అంతా కలిసి విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధి కోసం సరస్వతి హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కంటే ముందుగానే రాష్ట్రవ్యాప్త షెడ్యూల్లో ఉన్నట్టుగా త్రివర్ణ పతాక ఆవిష్కరణ చేయడం తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఇచ్చినటువంటి ఆరు పేజీల నివేదికను వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జానీ నాయక్ చదివి వినిపించగా ఎస్ఎంసి కమిటీ సభ్యులు ప్రభాకర్ తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం చేస్తున్న కృషిని గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు,పాఠశాలలోని వివిధ తరగతుల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వాసవి క్లబ్ మునగాల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు




**మునగాల - విశాలభారతి :** వాసవి క్లబ్ గ్రేటర్ మునగాల వారి ఆధ్వర్యంలో గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి జన్మదిన సందర్భంగా ముకుందాపురం ఇందిరా అనాద వృద్ధాశ్రమంలో వృద్దులకు, వికలాంగులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. మునగాల అంగన్ వాడి కేంద్రంలో ఓవర్ హెడ్ ట్యాంక్ బహుకరించడం జరిగింది. హనుమాన్ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సిమెంట్ బెంచి బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకెళ్లాలని, అన్ని దానాలలో అన్నదానం గొప్పది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి, మండల వాసవి క్లబ్ అధ్యక్షులు కాపర్తి మణికంఠ కుమార్, కోశాదికారి అర్వపల్లి రామారావు, వంగవేటి లోకేష్, చిల్లంచర్ల శ్రీనివాస్, గన్నవరపు వెంకన్న, పోలిశెట్టి రమేష్, వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల మండలంలో ఘనంగా విద్యా దినోత్సవాలు




**చిట్యాల- విశాలభారతి :** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, నేరడ, పట్టణంలోని గ్రీన్ గ్రో పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పెద్దకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు,తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని విద్యా దినోత్సవం సందర్భంగా విద్యార్థిని ,విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామలింగాచారి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు మరియు పాఠ్యపుస్తకాలను గ్రామ సర్పంచ్ మరి జలంధర్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఆవుల మంజుల జానయ్య,వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, ఏర్పుల సైదులు ,ఉపాధ్యాయులు శకుంతల, లచ్చిరెడ్డి, విజయలక్ష్మి, జ్ఞానేశ్వరచారి, లుకేందర్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, కైలాసం, రోజా తదితరులు పాల్గొన్నారు.

**నేరడ ప్రాథమిక పాఠశాలలో..**

నేరడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగావైస్ ఎంపీపీ మర్ల అలివేలు రాం రెడ్డి,గ్రామ సర్పంచ్ దుబ్బాక శోభ వెంకటరెడ్డి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రెబల్లె శరత్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**గ్రీన్ గ్రో పాఠశాలలో..**

చిట్యాల పట్టణంలో స్థానిక గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం విద్యా వ్యవస్థను ఎలా అభివృద్ధి చెందించిందో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలు తెలంగాణకు గర్వకారణమని జూన్ 20న ప్రత్యేకించి విద్యా దినోత్సవం జరపడం విద్యా వ్యవస్థకు కలమానికంగా ఉంటుందని విద్య వల్ల విద్యార్థులు క్రమశిక్షణ పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి పాఠశాల ఏఓ పోలా గోవర్ధన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచవలసిన బాధ్యత ఉపాధ్యాయులదే




**కోదాడ - విశాలభారతి:** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ప్రాథమిక పాఠశాలను ప్రారంభించి, విద్యా దినోత్సవ సంబరాల్లో ఉపాధ్యాయులతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొని, గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న విద్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ప్రగతి బాటలో ముందుకు సాగుతున్నదని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ, కొత్తగా గురుకుల పాఠశాలలను నెలకొల్పుతూ, ప్రైవేటు, కార్పొరేట్ విద్యారంగాన్ని తలదన్నేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఆయన తెలిపారు. పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధిస్తున్నారని ఆయన అన్నారు. పునాది నుంచి పై కప్పు వరకు సర్కారు బడి బలోపేతం 'మన ఊరు మన బడి, మన బస్తీ మన బడి' ఆశయం అని ఆయన తెలిపారు. అందరికీ మెరుగైన విద్య అందించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పానికి నిదర్శనం ఈ పథకం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యా ప్రమాణాలు గణనీయంగా పెరిగాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసిఆర్ సారధ్యంలో నేడు ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ వచ్చిందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు వృద్ధిలోకి వచ్చాయి అన్నారు. మన బస్తి మన బడి కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల సుందరీకరణ, మరత్తులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఈ వేడుకల్లో సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్, ఎంపీపీ చింత కవిత రెడ్డి, చుండూరి వెంకటేశ్వర్లు, పట్టణ కౌన్సిలర్లు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్ లు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రైవేట్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# చాకిరి బారెడు..జీతం మూరెడు

**ఇది పంచాయతీ కార్మికుల దుస్థితి.**



**విశాలభారతి - భద్రాచలం :** కోడి కూతతో మొదలు పంచాయతీ కార్మికులు కార్యాలయాలకు వెళ్లాలి అక్కడ ఏరియల్ వారీగా పని విభజన జరిగాక మొదలవుద్ది అసలు వెధ పట్టణంలో ఉన్న అన్ని కాలనీలో వీళ్లే కనిపిస్తారు మట్టినంత మీ దోస్కుని మురికినంత పొలముకొని చెత్తతో దోస్తీ కడతారు చచ్చిపోయిన కళేబరాలు వీళ్లే తీయాలి వీళ్లే మొయ్యాలి ఎంత కంపు కొట్టిన పురుగులు పడిన చెయ్యను అనకుండా జానదు పొట్ట కోసం కుటుంబం కోసం. దుర్వాసనలు భరించే వీళ్ళకు జీతభత్యాలు శూన్యం అడిగితే పోస్ట్ ఉష్టింగే నోరు మెతప కూడదు మురికి కాలవల్లో దిగి వాసన భరించుకుంటూ మురికినంత తోడేయ్యాలి ఒళ్లంతా మురికి దుర్వాసనతో భరించాలి. పిల్ల జలను పోషించుకోవడానికి ఎంతటి వాసనైనా భరించే వీళ్ళకి జీతం పెంచడానికి ఏ ఒక్క ప్రభుత్వానికి చేతులు రావు. వీళ్ళకి రోగం వచ్చిన మెరుగైన వైద్యం ప్రభుత్వం చేయించరు ఏంటి. వీళ్ళకి ఈ దుస్థితి ఏళ్లకు ఏళ్లు పంచాయతీ కార్మికులుగా చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగం ఉండదు ఆరోగ్యానికి భద్రత ఉండదు. రోడ్లన్నీ వీధులన్నీ అద్దంలా చేసే వీరి బతుకులు ఎన్నడు మారాలి దుమ్ము ధూళి మింగి బ్రతికే వీరి బ్రతుకుల్లో వెలుగులు ఎన్నడు పూయాలి భరించలేని వాసనలో పురుగులు తాండవిస్తున్న మురికి కోపంలో బ్రతుకు కోసం జానెడు పొట్ట కోసం కష్టపడే వీళ్ళను ఎవరాదుకోవాలి ప్రభుత్వాల పనితీరును మానవతావాదులు ప్రజా తంత్ర వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు వీళ్ళకి పనికి తగ్గ వేతనం కల్పించాలని నినదిస్తున్నారు ఏసీ రూముల్లో కూర్చున్న రోగాలు వస్తున్న ఈ రోజుల్లో మురికి కాలువలతో స్నేహం చేస్తు దుర్వాసనను పిలుస్తూ రోజులు గడిపేస్తూ తనువును సాలిస్తున్న పంచాయతీ కార్మికుల అన్యారోధన ప్రభుత్వం పెడచెవిన పెట్టడం చాలా దుర్మార్గమని ప్రముఖులు వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ కార్మికుల బ్రతుకులను మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న ప్రతి కార్మికులకి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆరోగ్య భద్రత చూడాలని వీరికి ప్రత్యేక వైద్య బృందాలతో నెల నెల చెకప్ ఉండాలని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకొని పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారి కష్టాన్ని గుర్తించాలని. ప్రజాతంత్ర వాదులు కోరుకుంటున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి




**తిప్పర్తి - విశాలభారతి :** ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని

కార్పొరేట్,ప్రైవేటు పాఠశాల లో ఫీజుల నియంత్రణ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. తిప్పర్తిలో మరియు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులుభర్తీ చేయాలని, కార్పొరేట్, ప్రైవేటు ఫీజులు నియంత్రణ చేయాలని దానికోసం ఫీజు నియంత్రణ చట్టం చేయాలని, పెండింగ్ ఉన్న పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెజిబివిలు, మోడలల్ స్కూల్స్, ప్రభుత్వం సౌకర్యాలు కల్పించాని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. మన ఊరు మన బడి పథకాన్ని అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని, ఇప్పటికే పనులు జరిగిన నిలిపోయిన విద్యా సంస్థల్లో పనులు తక్షణమే ప్రారంభానికి నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల లో విద్యార్థుల సంఖ్య బాగా పెరిగిన మంచి ఫలితాలు వస్తున్నా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కారం పరిష్కరించడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు.ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థుల మధ్యాహ్నం భోజనం బిల్లు లు సంక్షేమ హాస్టళ్లు 8నెలల మెస్ బిల్లులు విడుదల చేయకుండా దశాబ్ది ఉత్సవాల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యా దినోత్సవం జరిగినంత మాత్రాన విద్యా రంగం సమస్యలు పరిష్కారం కావు అన్నారు.తక్షణమే విద్యా రంగం సమస్యల పరిష్కారాన్నికై నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సమరుశీల పోరాటాలు నిర్మిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశం లో సాయికుమార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు ..

# వాజేడు మండల కేంద్రంలో ఘనంగా హరిత ఉత్సాహాలు



**విశాలభారతి - వాజేడు** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం మండలం కేంద్రంలో రైతు వేదిక వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాజేడు మండల తాసిల్దార్ సర్వార్ పాషా ఎంపిడిఓ విజయ ఎంపీవో ,శ్రీకాంత్ సర్పంచ్ తల్లాడి ఆదినారాయ వాజేడు మండల కేంద్రంలో ఘనంగా హరిత నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో సతేందర్ పంచాయతీ కార్యదర్శి ఫారెస్ట్ సిబ్బంది మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## విద్య వైద్య రంగాలకు ప్రాముఖ్యత...

**తార్నాక,విశాల భారతి:** రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తోందని, తాము కూడా ఈ రెండు రంగాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ సికింద్రాబాద్ లో విద్య, వైద్య సదుపాయాలను పెంచుతున్నామని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళ వారం విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని అడ్డగుట్ట ప్రభుత్వ ఉన్నత స్కూల్, లాలాపేట ప్రైమరీ స్కూల్, లాలాపేట హై స్కూల్ లను డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సందర్శించి, రూ.50 లక్షల ఖర్చుతో సమకూర్చిన వివిధ సదుపాయాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మన బస్తీ, మన బడి కార్యక్రమాల్లో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని 10 ప్రభుత్వ స్కూల్ లకు కొత్త సదుపాయాలను కల్పించేందుకు ఏర్పాట్లు జరుపుతున్నామని తెలిపారు.50 సంవత్సరాల సికింద్రాబాద్ ప్రజల కళలను నెరవేర్చే లా సితాఫలమండీ లో కొత్త గా జూనియర్, డిగ్రీ కాలేజీలను స్థాపించామని, వాటికీ రూ.30 కోట్ల తో కొత్త భవనాలను నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ విద్యా ప్రాంగణం కార్పోరేట్ స్కూల్ లకు దీటుగా తీర్చిదిద్దుతామన్నారు. పేదలకు వైద్య సేవలను అందుబాటు లో నిలిచేలా బస్తీ దావాఖానలను నెలకొల్పామని, కుట్టి వెల్లోడి ఆసుపత్రిని అన్ని సదుపాయాల సూపర్ స్పెషాలిటి గా తీర్చిదిద్దుతున్నామని అందుకు రూ.13 కోట్ల మేరకు నిధులను సమకుర్చమని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కిషోర్ కుమార్,రామేశ్వర్ గౌడ్ లతో పాటు స్థానిక విద్యాశాఖ అధికారి బాలు నాయక్, సునీల్ ముదిరాజ్, నాగరాజు గౌడ్, స్టాలిన్, నాగేశ్వరరావు, నాగరాజ్, గీత దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



**పాలకవీడు - విశాలభారతి:** ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో డిజిటల్ బోధన చేస్తున్నందున ప్రజలందరూ విద్యార్థిని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి వాటి బలోపేతానికి సహకరించాలని పాలకవీడు ఎంపిటిసి మీసాల ఉపేందర్ కోరారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం నాడు జరిగిన విద్యా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే అర్హత సాధించినటువంటి ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉంటారని, వీరికి సిలబస్ ప్లానింగ్ కరికులం ప్లానింగ్ తో పాటు ప్రతి పిల్లవాడికి అర్థమయ్యేలా బోధించేటటువంటి ప్రావీణ్యతను కలిగి ఉంటారని కనుక ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలే ఉత్తమ ఫలితాలు సాధించి చరిత్రను సృష్టిస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలల నుండి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని, కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతి ప్రతిభ కనబరిచిన వారు బాసర ఐఐఐటి లో సీట్ పొంది ఆరు సంవత్సరాల తరువాత ఇంజనీరింగ్ పట్టభద్రులు గా బయటకు వచ్చే అవకాశం ఉంటుంది అని తెలిపారు.అనంతరం బాలికలు కోలాట నృత్యం చేస్తూ ర్యాలీ నిర్వహించి, కళవేదిక పై చూడముచ్చటగా కోలాట నృత్యం చేశారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బైరెడ్డి జితేందర్ రెడ్డి,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఉపేందర్, వెంకటరెడ్డి,సైదులు,స్వప్న,శ్రీనివాస్,రాములు,అనంతరెడ్డి, రామాంజనేయులు,సంధ్యారాణి, రేష్మా,కవిత, సిఆర్పి మంగ్తా నాయక్,తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# పి.వై.ఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**మహబూబాబాద్ - విశాల భారతి :** జులై 4, 5 న ఇల్లందు పట్టణంలో జరిగే పివైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పి.వై.ఎల్ గార్ల మండల అధ్యక్షులు వాంకుడోత్ జగన్ పిలుపునిచ్చారు. సోమవారం గార్ల స్థానిక మండలం న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు అనంతరం జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం పెరుగుతున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల అవుతున్నప్పటికీ ఎలాంటి ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం విచారకరమని ఫలితంగా అనేకమంది వయసు పైబడుతూ నిరుద్యోగులుగా మిగిలిపోతున్న పరిస్థితి ఉందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగం ఇస్తానన్న కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ హామీని మరిచిపోయాడని యువకులకు తీవ్ర అన్యాయం చేశాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేసీఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుని యువతరం అర్థం చేసుకొని తమ హక్కుల కోసం యువకులు కొట్లాడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

# పాఠశాలల సమస్యలు పరిష్కరించకపోతే మంత్రి ఎమ్మెల్యే పర్యటనలను అడ్డుకుంటాం.




**మహబూబాబాద్ - విశాల భారతి :** కురవి మండలంతో ఉన్న ప్రభుత్వ పాఠశాల,హస్టల్లలో ఉన్న సమస్యలను పరిష్కరించకపోతే ఎమ్మెల్యే రెడ్యా నాయక్, మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటనలను అడ్డుకుంటాం అని ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు వీరెందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు ముఖ్య అతిధిగా హజరై మాట్లాడుతూ...ఈ మండలంలో పాఠశాలలు శిధిలావస్థలో ఉన్నయని వినతిపత్రాలు ఇచ్చినప్పటికి ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు అన్నారు. అలాగే మండలంలో మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారింది అన్నారు. దానితో పాటు మండలంలో గిరిజన ఆశ్రమ పాఠశాల భవనం సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకేళ్లిన స్పందన కరువైంది అన్నారు. మండలంలో ఉన్న విద్యా రంగ సమస్యలు పరిష్కారించకుండా, విద్యార్థులకు ఇచ్చిన హమీలను నెరవేర్చకుండా మండలంలో మంత్రి, ఎమ్మెల్యే పర్యటించే హక్కు లేదన్నారు. తక్షణమే ఆ సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తే, మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పర్యటలను ఖచ్చితంగా అడ్డుకుంటాం అని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు, మండల కార్యదర్శి మురళి, నాయకులు వాసు, జస్వంత్, మహేష్, గణేష్, వెంకటేష్ పాల్గొన్నారు.



# బిజెపి టిఫిన్ బాక్స్ ప్రోగ్రాం..

**ఓయూ,విశాల భారతి:** జాతీయ బిజెపి ఆదేశాల మేరకు దేశంలోని అన్ని అసెంబ్లీలో బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమానికి బిజెపి అధిష్టానం పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా మంగళవారం సికింద్రాబాద్ నియోజకవర్గ బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమం ఉస్మానియా యూనివర్సిటీలోని ల్యాండ్ స్కేపింగ్ గార్డెన్లో బిజెపి కన్వీనర్ కందాడి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్, కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, వెంకటరమణి, రవి ప్రసాద్ గౌడ్, బండపల్లి సతీష్, ఆదం విజయ్ కుమార్, మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, మద్దెర్ల శ్యామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు శ్రేణులు తమ ఇంటి నుండి తీసుకువచ్చిన టిఫిన్ బాక్స్ (బ్రేక్ ఫాస్ట్) ను తింటూ బిజెపి బలోపేతంపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలు శ్రేణులు మహిళ నాయకురాలు భారీగా పాల్గొన్నారు.




## ఓయూలో ఘనంగా విద్యా దినోత్సవం.

ఓయూ,విశాల భారతి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యా దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఓయూ ఉన్నతాధికారులు, ప్రొఫెసర్లు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలేజ్ ఎన్సిసి విద్యార్థులు ఎన్సిసి ఆఫీసర్ వెంకటేష్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాల డైరెక్టర్ రిషికాంత్, ప్రిన్సిపాల్ ఎం భవాని అధ్యాపకులు విద్యార్థులు ఓయూ ఆర్ట్స్ కళాశాల నుండి ఠాగూర్ ఆడిటోరియం వరకు విద్యా దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఓయూ విసి డాక్టర్ రవీందర్ యాదవ్ హాజరై ఠాగూర్ ఆడిటోరియం వద్ద కొత్తగా నిర్మించిన డాక్టర్ గుర్రం నాగయ్య అంఫీ థియేటర్ను ఆవిష్కరించి మాట్లాడారు.

# దళిత బంధు తరహాలో బీసీలను మోసం చేస్తున్న సీఎం కేసీఆర్...

**హైదరాబాద్,విశాల భారతి:** దళిత బంధు పేరుతో దళితులను మోసం చేసినట్లు..బీసీ వర్గాలకు లక్ష రూపాయలు ఇస్తాను అని మోసం చేయాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు చూస్తున్నారని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏ.ఎస్ రావు విమర్శించారు. మంగళవారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దళితులకు పది లక్షల ఇస్తామన్న ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులకు దళిత బంధు పూర్తి కాకుండానే బీసీలకు లక్ష రూపాయలు ఇస్తాను అనడం బీసీలను మోసం చేయడమేనని అన్నారు. దళితులకు ఇచ్చే పది లక్షల రూపాయల్లో పైరవీ చేసే అధికార పార్టీ నాయకులు దండుకుంటున్నారు తప్ప పేరుకే 10 లక్షలు దళితులకు ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అని ప్రకటించినా మీ సేవ సెంటర్ లలో దరఖాస్తులకు ..సాంకేతిక సమస్యలు ఒకవైపు, ఎమ్మార్వో కార్యాలయ చుట్టూ తిరుగుతూ కుల ,రెవెన్యూ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు దారులు నానా అగచాట్లు పడుతున్నారని తెలిపారు. దరఖాస్తులకు చివరి తేదీ 20వ తేదీ ప్రకటించడం ఇది బీసీలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. అంతేకాకుండా నమస్తే తెలంగాణలో రాసిన కథనానంపై స్పందించిన ఆయన తెలంగాణకు సానుకూలంగా చంద్రబాబు నాయుడు లేఖ ఇవ్వకుంటే రాష్ట్రం ఏర్పడేదా.. అని గుర్తు చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్ లో ఒక ఎకరం భూమి అమ్మితే తెలంగాణలో నాలుగు ఎకరాలు వచ్చేవని.. నేడు తెలంగాణ లో ఒక ఎకరం అమ్మితే ..ఆంధ్రప్రదేశ్ లో 50 ఎకరాలు కొనవచ్చు అనే వార్తను వక్రీకరించడం సమంజసం కాదన్నారు.

# జులై 10న ఢిల్లీలో జరుగు మహాధర్నాను విజయవంతం చేయాలి..



**మహబూబాబాద్ - విశాల భారతి :** వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 10న ఢిల్లీలో జరుగు మహాధర్నాను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా పిలుపునిచ్చారు. మంగళవారం ఆ సంఘం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రస్తుతం నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్న విధానంలో భాగంగా చాలీచాలని పింఛన్ డబ్బులతో కుటుంబం రోడ్డు పడుతుందని, ప్రభుత్వం వికలాంగులకు పదివేల రూపాయలు పింఛన్లు అందించి కుటుంబాలను ఆదుకోవాలని, అదే విధంగా బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో వికలాంగులకు అంథోదయ కార్డులు ఇచ్చి ఆదుకున్న ప్రస్తుత ప్రభుత్వం వాటిని తొలగించి వికలాంగులకు అన్యాయం చేసిందని, వెంటనే అంథోదయా కార్డులు వికలాంగులకు అందించి ఆదుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు వ్యక్తిగత రుణాలు ఇస్తానని హామీ ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్న నేటికీ అమలు చేయకపోగా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన వికలాంగులకు ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యలు పరిష్కరిస్తానని హామీలు ఇచ్చి ఊదరగొడుతున్న ఈ ప్రభుత్వాలు నేటికీ అమలు పరచడంలో అలసత్వం వహిస్తుందని, అలాగే రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని అదేవిధంగా వచ్చే ఎన్నికల్లో వికలాంగులకు స్థానాలు కూడా కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు రణం గౌరమ్మ, కందిపాటి ఉమేష్, ముత్తిలేని సీతారామయ్య, ఇర్రి యాకయ్య, బత్తిని వెంకన్న, రడం సారయ్య, బత్తుల ఉప్పలయ్య, ఆంబోతు వీరభద్ర చారి, ముత్తయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బడిబాట కార్యక్రమం

**విశాల భారతి - పెన్ పహాడ్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్పహాడ్ లో తెలంగాణ విద్యా దినోత్సవం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెన్ పహాడ్ మండల జడ్పిటిసి శ్రీమతి మామిడి అనిత అంజయ్య మాట్లాడుతూ ఈ దశాబ్ద కాలంలో ప్రభుత్వం చేపట్టిన విద్యాభివృద్ధి కార్యక్రమాలను పిల్లలకు వివరించారు. మండల విద్యాధికారి నగరికంటి రవి ప్రధానోపాధ్యాయులు వెంకన్న ఇతర ఉపాధ్యాయుల సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. తదనంతరం ప్రధానోపాధ్యాయులు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫోర్టీ ఫైడ్ రాగి జావా అల్పాహారం గా విద్యార్థులకు అందజేసే కార్యక్రమం, మన ఊరు మనబడి కింద పాఠశాలకు మంజూరైన డిజిటల్ బోర్డ్స్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత యూనిఫాం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శేషగిరిరావు ఎంపీడీవో బాణాల శ్రీనివాసచారి ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో ప్రధమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు బల్క సౌజన్య భూక్య నందినిలను సన్మానించినట్లు విద్యా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెన్పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల కేజీబీవీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు







# సంగారెడ్డి జిల్లాలో ఘనంగా విద్యా దినోత్సవం

## మన ఊరు మనబడి కార్యక్రమంలో పనులు పూర్తయిన పాఠశాలలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

- **విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ పంపిణీ - లాంఛనంగా రాగిజావ పంపిణీ**
- **కార్పోరేట్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలు**
- **పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **విద్యతోనే వికాసం, విజయం...**
- **సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**

**పటాన్ చెరు-విశాలభారతి** తెలంగాణ ప్రభుత్వం విద్యా, వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి పెద్దపీట వేసిందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవంను పురస్కరించుకుని పటాన్ చెరు నియోజకవర్గంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పలు పాఠశాలలను ఆయన ప్రారంభించారు. జిన్నారం మండలం నల్తూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ శరత్, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్యం, విద్యపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పథంలోముందుకు తీసుకు వెళుతున్నారన్నారు. తెలంగాణ రాకముందు బడులు ఎలా ఉన్నాయి, వచ్చాక పరిస్థితి ఎలా ఉందన్నది ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు గీటుగా అన్ని సౌకర్యాలను సమకూర్చి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలని, విద్యార్థుల సంఖ్య మరింత పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ గతంలో ఇలాంటి గొప్ప స్కూల్స్ ఎక్కడ చూడలేదని, అప్పుడు హాస్టల్స్ లో సీటు దొరకడమే కష్టమన్నారు. నేటి విద్యార్థులు చాలా అదృష్టవంతులని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సకల సౌకర్యాలతో ప్రభుత్వం విద్య నందిస్తుందని అన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద జిల్లాలో 212 కోట్లతో 441 పాఠశాలల్లో పనులు చేపట్టామని, వంద పాఠశాలల పనులు పూర్తి అయ్యి వాటిని ప్రారంభించుకుంటున్నామన్నారు. మైనార్టీలకు జిల్లాలో 12 రెసిడెన్షియల్ పాఠశాలలు వచ్చాయని, అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ బీసీలకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి కేజీ టు పీజీ వరకు ఉచిత బోధన జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. విద్యతోనే వికాసం, విజయమని, విద్య వికాసమైతే ఆ ఇల్లు, గ్రామం అభివృద్ధి చెందుతుందని, సంస్కారవంతమైన పౌరులుగా రూపొందుతారని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో అందిస్తున్న విద్యను విద్యార్థులు అందిపుచ్చుకుని ఉన్నతంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ కోరారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫారాలను పంపిణీ చేశారు. రాగి జావాను విద్యార్థులకు అందించారు. గ్రామ సర్పంచ్ జనార్ధన్ కరెంటు ట్రాన్స్ఫార్మర్ విషయమై సమస్యను వివరించగా, సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్పర్సన్ ప్రభాకర్, డిఇఓ వెంకటేశ్వర్లు, డిఆర్ డిఓ శ్రీనివాస రావు, ఎస్ఎంసి సభ్యులు, గ్రామ ప్రజలు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన బడితో..
## శిథిలావస్థ నుంచి ఆధునికత వైపు ప్రభుత్వ బడులు

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **నందిగామలో 'మన ఊరు మన బడి' అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం**

**పటాన్ చెరు-విశాలభారతి** మన ఊరు మనబడి కార్యక్రమంతో ప్రభుత్వ బడులు శిథిలావస్థ నుంచి ఆధునికత వైపు అడుగులు వేస్తున్నట్టు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

పటాన్ చెరు మండలం నందిగామ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి పథకం ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక వసతులతో కూడిన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునేందుకు వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఉమావతి గోపాల్, ఎంపీటీసీ నాగజ్యోతి లక్ష్మణ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# జగన్నాథ స్వామి రథయాత్రలో పాల్గొన్న శ్రీకాంత్ గౌడ్

**పటాన్ చెరు-విశాలభారతి** పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో జై జగన్నాథ్ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించిన జగన్నాథ్ స్వామి రథయాత్రలో పటాన్ చెరు మాజీ జడ్పీటిసి, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రథయాత్ర పూరి జగన్నాథ్ స్వామి వారి యాత్ర అని చెప్పారు. అదే రీతిలో పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రతి యేటా ఒడిషా రాష్ట్రానికి చెందిన వారు ఈ యాత్రను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై జగన్నాథ్ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు యస్.ఆర్.కే యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ సభకు ఏర్పాట్లు చకచకా..

- **ఏర్పాట్లను పరిశీలించిన టిఎస్ఎంఎస్ఐ డిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ శరత్ కుమార్, ఎమ్మెల్యే జీఎంఆర్**

**పటాన్ చెరు-విశాలభారతి** పటాన్ చెరు పట్టణంలో ఈ నెల 22వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా నిర్వహించ తలపెట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి శంకుస్థాపన సభా ప్రాంగణ ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. మంగళవారం సాయంత్రం టిఎస్ఎంఎస్ఐ డిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ శరత్ కుమార్ తో కలిసి పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. సభ వేదికతో పాటు, ప్రజల గ్యాలరీ, పార్కింగ్, బందోబస్తు, వివిధ ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సభకు 30 వేలకు పైగా ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు చేశారు. బుధవారం సాయంత్రం లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయనున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ ప్రజల కల సాకారం కానున్న నేపథ్యంలో.. ప్రజలందరూ పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సభకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





# బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో గందరగోళం

**హైదరాబాద్-విశాల భారతి** హైదరాబాద్ బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో గందరగోళం చోటుచేసుకుంది. మంగళవారం అమ్మవారి కళ్యాణోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఈ నేపథ్యంలో గంటల తరబడి భక్తుల క్యూ లైన్లలో వేచిచూస్తుండగా తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలోనే పలువురు భక్తులు స్పృహ తప్పి పడిపోయారు. అయితే తోటి భక్తులు వారికి సపర్యలు చేశారు. దీంతో అక్కడ తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ క్రమంలోనే ఆలయంలో ఏర్పాట్లపై పలువురు భక్తులు పోలీసులు వాగ్వాదానికి దిగారు. ఎవరికైనా ఏదైనా జరిగితే ఎవరిది బాధ్యత అని...భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకపోతే ఎలా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. వీఐపీల తాకిడితోనే ఈ పరిస్థితి తలెత్తిందని సామాన్య భక్తులు ఆరోపిస్తున్నారు. వీఐపీ పాస్‌లు ఎక్కువగా ఇచ్చారని.. దీంతో తాము గంటల తరబడి క్యూలైన్లలో వేచి చూడాల్సి వస్తుందని మండిపడుతున్నారు. కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే, బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈరోజు ఉదయం 9.30 గంటలకు ఈ కళ్యాణోత్సవం ప్రారంభమైంది. బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సమేతంగా హాజరై పట్టువస్త్రాలు సమర్పించారు. ఇక, అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు భారీగా తరలివచ్చారు.



# తెలంగాణలో అధునాతన విద్యా విధానం

**-తెలంగాణ విద్యా దినోత్సవం లో మంత్రి ఎర్రబెల్లి**

**పాలకుర్తి - విశాలభారతి :** రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ విద్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం పాలకుర్తి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ వ్యాప్తంగా పలు స్కూల్స్ భవనాలను, గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభిస్తూ, విద్యా దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గల హైస్కూల్ లో డిజిటల్ తరగతులు ప్రారంభించి, విద్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరంపాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో బాలుర రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీని ప్రారంభించి, విద్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనిమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ" మన విద్యా శాఖ దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలు మారాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం రూ. 7 వేల 289 కోట్లు కేటాయించినాము.

మొదటివిడతగా 9 వేల 123 పాఠశాలలో రూ. 3 వేల 495 కోట్లతో పనులు చేపట్టడం జరిగింది.

పాఠశాలలో మౌలికవసతులు, వంట గదులు, ఆధునాతన తరగతులు, డిజిటల్ గదులు, ఫర్నీచర్, డ్యుయల్ డెస్క్ లు, గ్రీనరీ, త్రాగు నీటి సౌకర్యాలు, లైబ్రరీ, టాయిలెట్స్ అన్ని సౌకర్యాలు కార్పోరేట్ స్థాయికి దీటుగా కల్పించడం జరుగుతున్నది.

నాడు భూత్ బంగ్లాలా బడులు, నేడు కార్పోరేట్ భవనాలునాడు నెర్రెలిచ్చిన గోడలు, నేడు కలర్ ఫుల్ చిత్రాలునాడు విరిగిన బెంచీలు,నేడు ఆధునాతన డెస్క్ లునాడు ఖరాబైన నల్ల బోర్డులు.నేడుమెరిసే డిజిటల్ స్క్రీన్ లునాడు విద్యా భోదనకు వాలంటీర్లు, నేడు అర్హులైన రెగ్యులర్ టిచర్లుఇది స్వరాష్ట్ర పాలన విద్యా విజం ఇది చదవుల తల్లీకి అగ్రతాంబూలంప్రతి విద్యార్థికి రూ. 600 చొప్పున వెచ్చించి 2 జతల యూనిఫాంలు ఉచితంగా ఇస్తున్నాము.డిజిటల్ క్లాస్ ల కోసం పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేస్తున్నాముగతంలో ఉన్న అరకొర స్కూల్స్, కాలేజీ లకు అదనంగా స్కూల్స్ కాలేజీ లను ఏర్పాటు చేశాం.

రాష్ట్రంలో 1 వెయ్యి 232 సంక్షేమ గురుకుల పాఠశాలలు, 1 వెయ్యి 425 సంక్షేమ పాఠశాలలు, 26 వేల 815 ప్రభుత్వ, కే.జి.బి.వి, మోడల్ స్కూల్స్ ఉన్నాయి.రాష్ట్రంలోని 26 వేల సర్కారు బడుల్లో ఇంగ్లీష్ మీడియం చదువులను ప్రారంభించాము.

202223 విద్యాసంవత్సరం నుండి 8వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టారు. ఈ సంవత్సరం 9వ తరగతికి విస్తరించాము.మన రాష్ట్రంలో 8వ తరగతి వరకు అమలయ్యే ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 9, 10 తరగతులకు కూడా విస్తరించి సన్న బియ్యంతో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నాము. వంట మనుషులకు, కార్మికులకు ఇచ్చే రూ. 1 వెయ్యి గౌరవ వేతనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడింతలు అంటే రూ.3 వేలకు పెంచడం ద్వారా వారికి కూడా చేయూతనిస్తున్నాము.రాబోయే విద్యా సంవత్సరం 202324 నుండి ఉదయం రాగి జావ కూడా అందించాలనేది మన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం. ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకుంటున్న వేల మంది విద్యార్థులకు ఉదయం రాగి జావను అల్పాహారంగా ఇవ్వబోతున్నాము. దీని వల్ల విద్యార్థులకు అవసరమైన కాల్షియం, ఇనుము, మినరల్స్, విటమిన్స్ వంటివి సమృద్ధిగా లభిస్తాయి. తద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుంది.విస్మరణకు గురైన తెలంగాణ కవులు, కళాకారులు, పండుగలు, జాతరలు, ప్రముఖులు, తెలంగాణ చరిత్ర, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం, రాష్ట్ర ఆవిర్భావం వంటివి పాఠ్యాంశాలుగా మారి తెలంగాణ విద్యార్థుల్లో స్ఫూర్తి బీజాలు నింపుతున్నాయి.బట్టీ విధానాలకు అతీతంగా ఆలోచించడం, వ్యక్తీకరించడం,విశ్లేషించడం,వ్యాఖ్యానించడం,అభిప్రాయాలు చెప్పడం,సృజనాత్మకత వంటి ఉన్నతశ్రేణి ఆలోచన సామర్థ్యాలను పెంపొందించడానికి వీలుగా, పరీక్షించడానికి అనుగుణంగా పరీక్షల సంస్కరణలు చోటుచేసుకున్నాయి.ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు చదువడం అలవాటుగా చేయడానికి వీలుగా గ్రంథాలయాలను బలోపేతం చేయడం ద్వారా పుస్తక ప్రపంచం రీడింగ్ కార్నర్లు ను ఏర్పరుస్తున్నాము. సాధారణ పాఠశాలల్లో బాలికావిద్యను ప్రోత్సహించడంతో పాటు బాలికల కోసం ప్రత్యేక గురుకులాలు, కె.జి.బి.వి. పాఠశాలలను రెసిడెన్షియల్ పాఠశాలల తరహాలో నిర్వహిస్తున్నాము.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పాఠశాల విద్యాశాఖలోని పరిపాలనా విధానాలు ఆధునిక పుంతలు తొక్కింది. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, అన్ని రకాల సమాచారాలను, బదిలీలు, పదోన్నతులు మొదలగు వివరాలను సాంకేతికత సహాయంతో సేకరించి నిర్వహిస్తున్నాము. ఇలా పరిపాలన సంస్కరణల వల్ల పాఠశాల విద్యలో పారదర్శక విధానాలు అమలు జరుగుతూ సమర్థవంతమైన పాలనను కొనసాగిస్తున్నాము.10వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి అభ్యాసం కోసం 'అభ్యాస దీపిక 'లను రూపొందించి అందిస్తున్నారు. దీని వల్ల ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత పొందేలా, అలాగే ప్రతిభావంతులు ఉత్తమ గ్రేడులను సాధించడానికి అవకాశం లభిస్తుంది.దివ్యాంగులైన పిల్లల గురించి కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వారంతా విద్యా స్రవంతిలో కొనసాగేలా, అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టింది.వైకల్యం కలిగిన విద్యార్థులను ఈ కేంద్రానికి తీసుకొని రావడం కోసం వారి తల్లిదండ్రులకు సంవత్సరానికి రూ.3 వేల 500 చొప్పున డబ్బులు చెల్లిస్తున్నారు. వైకల్యం కలిగిన బాలికలకు సంవత్సరానికి రూ.2 వేల స్కాలర్షిప్ ను మంజూరు చేస్తున్నారు.



తెలంగాణ ఆవిర్భావం జరిగి నవ వసంతాలు పూర్తయిన సందర్భంగా గత 9 సంత్సరాలుగా అమలు జరిపిన కార్యక్రమాలు, రూపొందించిన పథకాలు పాఠశాల విద్యాశాఖను ప్రగతి బాటలో పయనింపజేయడానికి దోహదపడుతున్నాయన్నారు.ఈ వేడుకల్లో జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య, ఆయా శాఖల అధికారులు, స్థానిక సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ మెంబర్ ఎండి మదర్,మండల పార్టీ అధ్యక్షులు నవీన్ కుమార్, ఎస్ఎంసి చైర్మన్, స్థాని ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల

# జగన్ అవినీతి సొమ్ము జనానికి పంచుతాం

**- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు**

**విశాలభారతి - ఆంధ్రప్రదేశ్:** జగన్ అవినీతితో దోచుకొని, దాచుకున్న డబ్బుని వెలికితీసి మరీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు ప్రకటించారు. తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నపుడే లక్ష కోట్లు దోచుకున్న ఘనుడు జగన్ రెడ్డి అని ఆయన విమర్శించారు. గత నాలుగేళ్ల వైసీపీ పాలనలో ప్రకృతి వనరులను కొల్లగొట్టి జగన్ ఏటా లక్ష కోట్లు దోచుకున్నాడని యనమల ఆరోపించారు. టిడిపి ఇటీవల మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తారని వైసీపీ నేతలు వేస్తున్న ప్రశ్నలకు యనమల ధీటైన సమాధానమిచ్చారు. జోన్ 2 టిడిపి పరిధిలో టిడిపి చైతన్య రథయాత్ర ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం నిడమర్రు మండలం క్రొవ్విడి శివారు బావోజి పాలెంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన సభలో యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని దివాళా తీయించి దోచుకున్న సొమ్మును ఇడుపులపాయ బంకర్లలో జగన్ దాచుకున్నాడని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి రాగానే ఇడుపులపాయ బంకర్లు బద్దలు కొట్టి మరీ పేదలకు పంచుతామని ఆయన ప్రకటించారు. పేదలను ధనికులుగా మార్చడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు, టిడిపి పని చేస్తున్నారని చెప్పారు. సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందే టిడిపి అన్నారు. సంక్షేమ పథకాల అమలుకు ఆద్యులు స్వర్గీయ ఎన్టీఆర్ అయితే.. దానిని కొనసాగించింది చంద్రబాబు అని ఆయన గుర్తు చేశారు. వచ్చే ఎన్నికలలో యువతకు 40 శాతం సీట్లు కేటాయించేందుకు టిడిపి సిద్ధంగా ఉందన్నారు. యువగళం పేరిట నిరుద్యోగ యువతకు రూ.3 వేల భృతి ఇస్తామని, పరిశ్రమలు, కంపెనీలు తెచ్చి రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. మహిళలు, రైతులు, యువత, బలహీన వర్గాల సంక్షేమానికి మినీ మేనిఫెస్టో ఇచ్చామని, భవిష్యత్తులో అన్ని వర్గాల సంక్షేమానికి మరిన్ని పథకాలు ప్రకటిస్తామని చెప్పారు. టిడిపి మినీ మేనిఫెస్టోపై కొన్ని వర్గాల్లో అపోహలు సృష్టించేందుకు వైసీపీ చేస్తున్న యత్నాలను ఆయన తప్పుబట్టారు. టిడిపి హయాంలో ఎస్సీలకు అమలు చేసిన 27 పథకాలను జగన్ రద్దు చేసాడని మండిపడ్డారు. కేంద్రం ఇస్తున్న నిధులు కూడా జగన్ దారి మళ్ళించాడని ఆయన ఆరోపించారు. లక్షల కోట్ల అప్పులు తెచ్చిన జగన్ ఆ భారాన్ని ప్రజలపై మోపి, నిధుల్ని మాత్రం సొంత ఖజానాకు మళ్ళించుకున్నాడని ఆరోపించారు. జగన్ మాదిరి అప్పులు చేయాల్సిన దుస్థితి టిడిపికి లేదని, సంపద సృష్టించి మరీ పేదలకు పంచడం టిడిపికి తెలుసని యనమల చెప్పారు.





# సాయిధరమ్ తేజ్-సంపత్‌నంది సినిమాకు ఇంట్రెస్టింగ్ టైటిల్

సుదీర్ఘ విరామం తర్వాత ఈ ఏడాది విరూపాక్ష సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్నాడు సాయిధరమ్ తేజ్. ప్రస్తుతం పవన్ కల్యాణ్‌తో కలిసి బ్రోలో నటిస్తున్నాడు. ఈ మూవీకి సముద్రఖని దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా సాయిధరమ్ తేజ్ టాలెంటెడ్ డైరెక్టర్ సంపత్‌నందితో కొత్త సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడన్న వార్త కూడా తెరపైకి వచ్చింది. తాజాగా ఈ క్రేజీ సినిమా టైటిల్ న్యూస్ ఒకటి ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఈ చిత్రానికి గంజా శంకర్ టైటిల్‌ను ఫైనల్ చేశారని, పవన్ కల్యాణ్ నటించిన గుడుంబా శంకర్ స్ఫూర్తితో ఈ టైటిల్ ఫిక్స్ చేశారని వార్తలు వస్తున్నాయి. మాస్ మసాలా ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాలో గంజా శంకర్‌గా టైటిల్ రోల్‌లో కనిపించబోతున్నాడట సాయిధరమ్ తేజ్. బ్రో మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ స్టిల్స్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. ఈ మూవీలో ప్రియా ప్రకాశ్ వారియర్, కేతిక శర్మ ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. రోహిణి, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, సుబ్బరాజు, రాజా చెంబోలు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తుండగా.. వివేక్ కూచిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఫాంటసీ కామెడీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తెలుగు నేటివిటీకి తగ్గట్టు త్రివిక్రమ్ శ్రీనివాస్ మార్పులు చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రానికి థమన్ సంగీతాన్ని అందిస్తున్నాడు.



# యానిమల్ కోసం 50 రోజులు పనిచేశా : రష్మిక మందన్నా

కన్నడ భామ రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది. ఈ భామ నటిస్తోన్న క్రేజీ ప్రాజెక్టుల్లో ఒకటి పుష్ప.. ది రూల్ కాగా.. రెండోది బాలీవుడ్ మూవీ యానిమల్. షూటింగ్ దశలో ఉన్న ఈ రెండు భారీ చిత్రాలపై అంచనాలు భారీగానే ఉన్నాయి. బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్‌కపూర్‌తో నటిస్తోన్న యానిమల్ చిత్రాన్ని అర్జున్ రెడ్డి ఫేం సందీప్ రెడ్డి వంగా డైరెక్ట్ చేస్తున్నాడు. తాజాగా ఈ సినిమా షూటింగ్ అప్‌డేట్ అందించింది రష్మిక మందన్నా. యానిమల్‌కు సంబంధించి తన పోర్షన్ పూర్తయిందని తెలియజేసింది. నిన్నటి నైట్ షూట్‌తో షూటింగ్ పూర్తయింది. తిరిగి హైదరాబాద్‌కు వచ్చేశా. నేటి నుంచి పుష్ప 2 పనులపై ఫోకస్ పెట్టబోతున్నా. యానిమల్ టీంతో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమా హఠాత్తుగా నా వద్దకు వచ్చింది. యానిమల్ కోసం 50 రోజులు షూటింగ్‌లో పాల్గొన్నా. సందీప్ రెడ్డి వంగా తన క్రాఫ్ట్‌లో లీనమైపోయాడు. ఆర్టిస్టులందరికీ చాలా స్వేచ్ఛనిచ్చారు. రణ్ భీర్ కపూర్ అందమైన వ్యక్తిత్వం ఉన్న మనిషి. అనిల్ కపూర్‌తో పనిచేయం అద్భుతమైన అనుభవం.. అంటూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చింది.

ఈ చిత్రాన్ని టీ సిరీస్ ఫిలిమ్స్, భద్రకాళి పిక్చర్స్, సినీ 1 స్టూడియోస్ బ్యానర్లపై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, కృషన్ కుమార్, మురద్ ఖేతని నిర్మిస్తున్నారు. సుకుమార్ డైరెక్షన్‌లో అల్లు అర్జున్ టైటిల్ రోల్ పోషిస్తున్న పుష్ప.. ది రూల్ షూటింగ్ దశలో ఉంది. రష్మిక మందన్నా మరోవైపు లీడ్ రోల్‌లో రెయిన్ బో చిత్రంలో కూడా నటిస్తోంది. ఈ మూవీ కూడా షూటింగ్ దశలో ఉంది.









## బంజారాహిల్స్‌లో బన్నీ.. మారేడుమిల్లిలో సుకుమార్..


# పుష్ప2 షూటింగ్ సంగతేంటి

మోస్ట్ అవెయిటెడ్ టాలీవుడ్ ప్రాజెక్టుల్లో ఒకటి పుష్ప.. ది రూల్. పుష్ప.. ది రైజ్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈ ప్రాజెక్టులో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో అదరగొట్టేందుకు రెడీ అవుతున్నాడు. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కొన్ని రోజుల క్రితం మైత్రీ మూవీ మేకర్స్ ఆఫీసులో ఐటీ దాడుల నేపథ్యంలో షూటింగ్‌ను ఆపేశారన్న పుకార్లు తెరపైకి వచ్చాయి. అయితే మైత్రీ మూవీ మేకర్స్ మాత్రం ఇతర సినిమాల షూటింగ్స్‌పై ఫోకస్ పెట్టారట. మరి పుష్ప 2 షూటింగ్ ప్రస్తావన తెరపై రాగా.. మారేడుమిల్లి ఫారెస్ట్ ప్రాంతంలో షూటింగ్ కొనసాగుతున్న నేపథ్యంలో పుష్ప 2 చిత్రీకరణ నెమ్మదించిందన్న పుకార్లలో నిజం లేదని చిత్రయూనిట్ వర్గాల సమాచారం. ఇదిలా ఉంటే ప్రస్తుతం అల్లు అర్జున్ బంజారాహిల్స్ లో ఉన్నాడు. ప్రస్తుతానికి షూటింగ్స్ ఏమీ లేవు. అంతేకాదు ఆహా కోసం యాడ్స్ చేసే అసైన్‌మెంట్స్ కు కూడా బన్నీ సంతకం చేశాడని సమాచారం. దీంతోపాటు ముంబై, హైదరాబాద్‌లో వెడ్డింగ్ ఈవెంట్స్ కు హాజరు కానున్నాడట. ఇవాళ రాంచరణ్-ఉపాసన కూతురును చూసేందుకు అపోలో ఆస్పత్రికి కూడా వెళ్లాడు బన్నీ.

బన్నీ వ్యక్తిగత కార్యక్రమాలతో బిజీగా ఉండటంతో మరి పుష్ప2 షూటింగ్ సంగతేంటని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. ఇదిలా ఉంటే మరోవైపు అల్లు అర్జున్- రష్మిక మందన్నా త్వరలోనే పుష్ప 2 తాజా షెడ్యూల్‌లో జాయిన్ కాబోతున్నారని వార్తలు కూడా తెరపైకి వస్తున్నాయి. అల్లు అర్జున్ రానున్న రోజుల్లో ఎక్కువ సినిమాలు చేసేందుకు ప్రస్తుతం పలువురు దర్శకులతో కొత్త కథలను కూడా వింటున్నాడన్న టాక్ కూడా ఉంది. మొత్తానికి బన్నీ పుష్ప 2 షెడ్యూల్‌లో ఎప్పుడు జాయిన్ అవుతున్నాడన్న దానిపై మేకర్స్ నుంచి ఏదైనా క్లారిటీ వస్తుందేమో చూడాలంటున్నారు మూవీ లవర్స్. సీక్వెల్ ప్రాజెక్ట్ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఫస్ట్ పార్టును మించిన బడ్జెట్‌తో వస్తోంది. ఫస్ట్ పార్టులో శ్రీవల్లిగా మెరిసిన కన్నడ సోయగం రష్మిక మందన్నా రెండో పార్టులో కూడా సందడి చేయనుంది. పుష్ప.. ది రైజ్‌కు సూపర్ హిట్ ఆల్బమ్ అందించిన రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేసినట్టు ఇప్పటికే మేకర్స్ వెల్లడించారు.

## మహేశ్ బాబు గుంటూరు కారం నుంచి

# పూజాహెగ్డే అవుట్..!



టాలీవుడ్ సినీ జనాలు ఎప్పుడెప్పుడొస్తుందా అని ఎదురుచూస్తున్న క్రేజీ ప్రాజెక్టుల్లో ఒకటి మహేశ్ బాబు నటిస్తోన్న గుంటూరు కారం. ఎస్‌ఎస్‌ఎంబీ 28గా వస్తున్న ఈ మూవీకి మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే విడుదల చేసిన గుంటూరు కారం మాస్ స్ట్రైక్ మహేశ్ బాబు అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఈ చిత్రంలో పూజాహెగ్డే, శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారని తెలిసిందే. అయితే ఈ ప్రాజెక్ట్ నుంచి పూజాహెగ్డేను పక్కన పెట్టేశారన్న వార్త ఇప్పుడు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. కొంతకాలంగా పూజా హెగ్డే సినిమాలు బోల్తా కొడుతున్నాయి. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో పూజా హెగ్డే నటించిన సినిమాలు దాదాపు డిజాస్టర్ టాక్ తెచ్చుకున్నాయి. ఇప్పుడు దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ హీరోయిన్‌గా పూజా హెగ్డే స్థానంలో శ్రీలీలని మెయిన్ లీడ్ రోల్‌లో రీప్లేస్ చేశాడని ఇన్‌సైడ్ టాక్. ఇదే నిజమైతే శ్రీలీల ఖాతాలో మరో భారీ ప్రాజెక్ట్ చేరిపోవడం కన్ఫామ్ అయినట్టే. పూజాహెగ్డే స్థానంలో మలయాళ భామ సంయుక్తా మీనన్‌ను తీసుకుంటున్నారని మరో వార్త కూడా నెట్టింట హల్ చల్ చేస్తోంది. దీనిపై మేకర్స్ ఏమైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి మరి. గుంటూరు కారం ప్రొడక్షన్ పనులు ఆలస్యమవుతూ వస్తుండగా.. మేకర్స్ నటీనటులు, ఇతర సిబ్బందిని మార్చే పనిలో ఉన్నట్టు టాక్. రెండు నెలల బ్రేక్ తర్వాత జూన్ 24న ఈ మూవీ ప్రొడక్షన్ వర్క్ షురూ కానుందని తాజా సమాచారం. గుంటూరు కారం చిత్రాన్ని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్ రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. అతడు, ఖలేజా చిత్రాల తర్వాత మహేశ్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. మూడో సినిమా హ్యాట్రిక్ కావడం పక్కా అని ధీమాగా ఉన్నారు ఫ్యాన్స్ . ఈ చిత్రాన్ని 2024 జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. మహేశ్ బాబు మరోవైపు త్వరలోనే ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో చేయ-ంబోతున్న ఎస్‌ఎస్‌ఎంబీ 29ను కూడా లాంఛ్ చేయ-ంబోతున్నట్టు సమాచారం.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.